వచ్చునని యనుట స్పష్టము.

(2) $$\text{రాశ్యంతర}\ \frac{\frac{య^3 - క^3}{య - క} - (య - క)^2}{3} = యక$$ దీనియందు (108 ప్ర 2 అను చే)

$$\frac{4}{3}\left\{\frac{(య^3 - క^3)}{య - క} - (య - క)^2\right\} + (య - క)^2 = 4యక + (య - క)^2$$

$$= (య + క)^2 = \frac{4(య^3 - క^3) - 4(య - క)^3}{3(య - క)} + (య - క)^2 = (య + క)^2$$

$$= \frac{4(య^3 - క^3) - 4(య - క)^3 + 3(య - క)^3}{3(య - క)} = (య + క)^2$$

$$= \frac{4(య^3 - క^3) - (య - క)^3}{3(య - క)} = (య + క)^2$$ యోగవర్గమగుచున్నది.

ఘనాంతరమును 4 చే గుణించి రాశ్యంతరఘనమును వ్యవకలించి త్రిగుణిత రాశ్యంతరముచే భాగించినచో యోగవర్గమగునని తెలియుచున్నది.

ఇందులకు మ. మా. శ్రీ. బాపురేనశాస్త్రిగారి శ్లోకము.

ఘనాంతరాత్ వ్యబ్ధిహతాత్ రాశ్యంతరఘనోనితాత్ ।
త్రిఘ్నరాశ్యంతరేణాప్తం రాశియోగకృతిర్భవేత్ ॥

ఉదా:— పైఉదాహరణమునందే $98 \times 4 - 2^3 \div 3 \times 2$
$= 392 - 8 \div 6 = 384 \div 6 = 64$ ఇది రాశియోగవర్గము, మూలము రాశియోగము

110. సూ. (1) ఇట్లు ఘనయోగమును, రాశియోగమును, తెలిసినచో ఘనయోగమును రాశియోగముచే భాగించి వచ్చినదాని రాశియోగవర్గమునుండి తీసివేసి శేషమును $\frac{4}{3}$ చే గుణించి దానిని తిరుగ రాశియోగవర్గమునుండి వ్యవకలించిన రాశ్యంతరవర్గమగును.

ఉదా:— రాశియోగము 8. ఘనయోగము 152 చెప్పబడినచో

$$8^2 - \left[\left\{8^2 - (152 \div 8)\right\}\frac{4}{3}\right] = 64 - \left\{(64 - 19)\frac{4}{3}\right\} = 64 - 60 = 4$$ అంతరవర్గము.

ఉపపత్తి: $య^3 + క^3$, $య + క$ తెలిసినవి.

$య^3 + క^3 = (య + క) \times (య^2 + క^2 - యక)$

రెండుపక్షములను $(య + క)$ చే భాగించి (—1) చే గుణించి $(య + క)^2$ ను

కలుప $(య + క)^2 - \frac{య^3 + క^3}{య + క} = 3యక$. రెండుపక్షములను 3 చే భాగింప

రాశిఘాతమగును. మిత్రము (108 ప్ర) పద్ధతి చే అంతరవర్గము.

$$(య + క)^2 - \frac{4\left\{(య + క)^2 - \frac{య^3 + క^3}{య + క}\right\}}{3} =$$

$(య + క)^2 - 4యక = (య - క)^2$

ఇట్లు పద్ధతి ఉపపన్నమగుచున్నది. దీనిని సవర్ణింపగా

(2) $$(య + క)^2 - \frac{4(య + క)^3 - (య^3 + క^3)4}{3(య + క)} = (య - క)^2$$

$$= \frac{4(య^3 + క^3) - (య + క)^3}{3(య + క)} = (య - క)^2$$ దీనిచే

ఘనయోగమును 4 చే గుణించి యోగఘనమును వ్యవకలించి త్రిగుణిత రాశియోగముచే భాగింప అంతరవర్గమగును. అని తెలియుచున్నది. ఇందులకు పద్యము.

ఘనయోగాత్ వ్యబ్ధిహతాత్ రాశియోగఘనోనితాత్ ।
త్రిఘ్నరాశియోగేనాప్తం రాశ్యంతరకృతిర్భవేత్ ॥

ఇది 7 సంక్రమణ పరికరము.

౮ ప్రకరణము.

వర్గకర్మ

అథకించిద్వర్గకర్మప్రోచ్యతే

ఇష్టకృతి రష్టగుణితా వ్యేకాదలితా విభాజితేష్టేన
ఏకస్స్యా దస్యకృతిర్దలితాసైకా ఉపరో రాశిః ॥ ౩౩ ॥
రూపంద్విగుణేష్టహృతంసేష్టం ప్రథమోఽథవాపరో రూపం।
కృతియుతివియుతీవ్యేకే వర్గౌ స్యాతాంయయోరాశ్యోః ॥ ౩౪ ॥

టీ॥ ఇష్టకృతిః = ఇష్టాంకవర్గము, అష్టగుణితా = 8 చే గుణింపబడినదై, వ్యేకా = తీసివేయబడిన 1 టి గలదియై, దలితా = అర్ధింపబడినదై, ఇష్టేన = ఆ ఇష్టాంకముచే, విభాజితా = భాగింపబడినదై, ఏకఃస్యాత్ = ఒకరాశి అగును, అస్య = దీనియొక్క, కృతిః = వర్గము, దలితా = అర్ధింపబడినదై, సైకా = ఒకటితో కలుపబడినదై, అపరఃరాశిః = రెండవరాశి.

అథవా = లేక, రూపం = ఒకటి, ద్విగుణేష్టహృతం = రెండుచే గుణింపబడిన ఇష్టాంకముచే భాగింపబడినదై, సేష్టం = ఇష్టసంఖ్యతో కలుపబడినదై, ప్రథమః = మొదటిరాశి, రూపం = ఒకటి, అపరః = రెండవరాశి.

యయోః రాశ్యోః = ఏ రెండు రాసులయొక్క, కృతియుతివియుతీ = వర్గయోగమును, వర్గాంతరమును, వ్యేకే = ఒకటిచే తీసివేయబడినవియై, వర్గౌ స్యాతాం = వర్గరాసులు [మూలములభించునవి] అగుచున్నవో [అట్టిరాసులగుచును.]

111. ప్ర. వర్గములనుగూర్చిన గణితక్రియ వర్గకర్మ. అందును ఏ రెండు రాసులయొక్క వర్గయోగమునుండిగాని వర్గాంతరమునుండిగాని 1 టిని తీసివేసినను, కలిపినను నిశ్శేషముగ మూలములభించునో అట్టిరాసుల తెల్పి? ఇట్టిప్రశ్న వలనదు ఆరెండురాసులను తెలిసికొనుటకు చేయుగణితము వర్గకర్మ. ఈగణితము బీజగణితమున విశేషప్రయోగము గలదు. ఇచట సంగ్రహముగ ఆచార్యులు 1 టిని వ్యవకలించు ప్రశ్నలకు గణితమును సూచించియున్నారు.

(1) ఒక ఇష్టాంకమును కల్పించి దానిని 8 చే గుణించి 1 టి వ్యవకలించి అర్ధించి ఇష్టాంకముచే భాగింప ఒకరాశి యగును. ఈ రాశియొక్క వర్గము నర్ధించి 1 టిని కలుప రెండవరాశి యగును.

(2) ద్విగుణితమగు ఇష్టాంకముచే 1 టిని భాగించి ఇష్టాంకమును కలుప మొదటిరాశి యగును, 1 టి రెండవరాశి యగును.

వీటివర్గయోగవర్గాంతరములవలన 1 టిని తీసివేత మూలములువచ్చును.

ఉద్దేశకః

రాశ్యోర్యయోః కృతివియోగయుతీ నిరేకే మూలప్రదే ప్రవద తౌ మమమిత్ర యత్ర ; క్లిశ్యన్తి బీజగణితేపటవోఽపి మూఢా షోఢోక్త బీజగణితం పరిభావయన్తః ॥ ౩౫ ॥

అత్రప్రథమానయనే కల్పితమిష్టం $\frac{౧}{౨}$ అస్య కృతిః $\frac{౧}{౪}$ అష్టగుణా జాతః ౨ అయం వ్యేకః ౧ దలితః $\frac{౧}{౨}$ ఇష్టేన $\frac{౧}{౨}$ హృతో జాతః ప్రథమోరాశిః ౧

అస్యకృతిః ౧ దలితా $\frac{౧}{౨}$ సైకా $\frac{౩}{౨}$ అయమపరోరాశిః

ఏవమేతౌ రాశీ $\frac{౧}{౧}$, $\frac{౩}{౨}$ ఏవమేకేనేష్టేన జాతౌ రాశీ $\frac{౭}{౨}$, $\frac{౫౭}{౮}$ ద్వికేన $\frac{౩౧}{౪}$, $\frac{౯౯౩}{౩౨}$

అథద్వితీయప్రకారేణేష్టమ్ ౧ అనేనద్విగుణేనరూపం భక్తం $\frac{౧}{౨}$ ఇష్టేనసహితం జాతః ప్రథమోరాశిః $\frac{౩}{౨}$ ద్వితీయో రూపం ఏవం రాశీ $\frac{౩}{౨}$, $\frac{౧}{౧}$ ఏవం ద్వికేన $\frac{౯}{౪}$, $\frac{౧}{౧}$ త్రికేన $\frac{౧౯}{౬}$, $\frac{౧}{౧}$ త్ర్యంశేన జాతౌ రాశీ $\frac{౧౧}{౬}$, $\frac{౧}{౧}$

[illegible]

$(\frac{1}{2})^2 \times 8 - 1 \div 2 \div \frac{1}{2} = \frac{1}{4} \times 8 - 1 \div 2 \div \frac{1}{2} = 1 \div 2 \div \frac{1}{2} = \frac{1}{2} \times \frac{2}{1} = 1$

[illegible]

(2) [illegible]

$1^2 \times 8 - 1 \div 2 \div 1 = \frac{7}{2} \div 1 = \frac{7}{2}$

$(\frac{7}{2})^2 \div 2 + 1 = \frac{49}{4} \div 2 + 1 = \frac{49}{8} + 1 = \frac{57}{8}$

[illegible]

(3) [illegible]

(4) [illegible] $1 \div (2 \times 2) + 2 = \frac{9}{4}$ [illegible]

(5) [illegible]

[illegible]

[illegible] $\frac{7}{2}$, $\frac{57}{8}$

$(\frac{7}{2})^2 = \frac{49}{4}$, $(\frac{57}{8})^2 = \frac{3249}{64}$ [illegible] $\frac{49}{4} + \frac{3249}{64} - \frac{1}{1}$

$= \frac{784}{64} + \frac{3249}{64} - \frac{64}{64} = \frac{3969}{64}$ [illegible] $\frac{63}{8}$ [illegible]

[illegible] $\frac{3249}{64} - \frac{784}{64} - \frac{64}{64} = \frac{2401}{64}$

[illegible] $\frac{49}{8}$ [illegible]

[illegible]

Scanned by CamScanner

లీలాగణిత వ్యక్త వాలుసూత్రముచే $\frac{1}{2ఇ}$ దీనిని ఇష్టసంఖ్యగా కల్పించి చేయగా క మూల ము కనిష్ఠమూలము. పెండ్త్రి ప్రసంఖ్యామూలము జ్యేష్ఠమూలమున్న అగును.

ఇచటగుణకము $\frac{1}{4}$ క్షేపము 2 ఇష్టసంఖ్య $\frac{1}{2ఇ}$ దీనిని లీలాగణిత సూత్రప్రకా

రము క్షేపము 2 ను ఇష్టసంఖ్య $\frac{1}{2ఇ}$ చే భాగించి 4 ఇ' ఇది ఇష్టసంఖ్యను తీసి

వేయగా $\frac{8ఇ^2-1}{2ఇ}$ దీనిని అర్థించి $\frac{8ఇ^2-1}{4ఇ}$ దీనిని గుణకము $\frac{1}{4}$ యొక్క మూలము

$\frac{1}{2}$ చే భాగించి $\frac{8ఇ^2-1}{2ఇ}$ ఇది కనిష్ఠమూలము. కావున $క=\frac{8ఇ^2-1}{2ఇ}$ అగుచున్నది.

$\frac{8ఇ^2+1}{4ఇ}$ ఇది జ్యేష్ఠమూలము ఇచట జ్యేష్ఠమూలముతో పనిలేదు.

పూర్వము $య=\frac{1}{2}క^2+1$ అని సాధింపబడినది. కావున

$\because క=\frac{8ఇ^2-1}{2ఇ}\ \therefore య=\left(\frac{8ఇ^2-1}{2ఇ}\right)^2\frac{1}{2}+1$ అగుచున్నది. దీనిచే "ఇష్ట కృతిరష్టగుణితే" త్యాది సూత్రము (112 వ 1 వ) యొక్క ఉపపత్తి స్పష్టమగు చున్నది. (111 వ 2 వ) "రూపం ద్విగుణేష్టహృత" మిత్యాది ప్రకారాంతరోపపత్తి

(1) య (2) 1 ఈరెండును రాసులుగ కల్పింపబడినవి.

$య^2+1^2-1=య^2$ ఇట్లు ఒక ప్రశ్నభాగము సరిపడుచున్నది. అట్లు $య^2-1^2-1=య^2-2$ ఇది ఒక వర్గసంఖ్యయొక్క వర్గము కావలయును. $\therefore య^2-2=క^2$ అనుకొనగా $య^2=క^2+2$ అగుచున్నది.

ఇచట $క^2+2$ దీనికి సూత్రపపత్తియందువలెనే '2 ఇ' ఇష్టసంఖ్య కల్పించి "ఇష్టవర్గహృతః క్షేపః" ఇత్యాది సూత్రముచే చేయగా జ్యేష్ఠమూలము,

$\frac{1+2ఇ^2}{2ఇ}=\frac{1}{2ఇ}+ఇ$ ఇది "యూ" మానమగుచున్నది. కావున $\frac{1}{2ఇ}+ఇ$, 1 అని రాసులగుచున్నవి.

అథవా సూత్రమ్.

112 వ. ఇష్టస్య వర్గవర్గో ఘనశ్చ తావష్టసంగుణౌ ప్రథమః।
సైకో రాశీస్యాతా మేవం వ్యక్తే ఽథవాఽవ్యక్తే॥ ౩౫॥

టీ. ఇష్టస్య = ఇష్టసంఖ్యయొక్క, వర్గవర్గః = వర్గవర్గము, (చతుర్ఘాతము) ఘనశ్చ = ఘనమున్ను, తౌ = ఆ రెండును అష్టసంగుణౌ = 8 చే గుణింపబడవలయును. ప్రథమః = మొదటిది (8 చే గుణింపబడిన వర్గవర్గము) సైకః = ఒకటితో కూడినది కావలయును. ఏవం వ్యక్తే, అథవా అవ్యక్తే రాశీస్యాతాం = ఇట్లు వ్యక్తగణితమందు గాని, అవ్యక్తగణితమందుగాని రాసులు అగును. వీటివర్గయోగ వర్గాంతరములు ఏకోనములై మూలదములు అగుచున్నవి.

న్యాసః ఇష్టమ్ $\frac{1}{2}$ అస్యవర్గవర్గః $\frac{1}{16}$ అష్టఘ్నః $\frac{1}{2}$ సైకో జాతః $\frac{3}{2}$ ప్రథమోరాశిః పునరిష్టమ్ $\frac{1}{2}$ అస్యఘనః $\frac{1}{8}$ అష్టగుణో జాతో ద్వితీయోరాశిః $\frac{1}{1}$ ఏవంజాతౌ రాశీ $\frac{3}{2}$, $\frac{1}{1}$ అథవా ద్వికేనేష్టేన 129, 64 త్రికేణ 649, 216, ఏవమనంతధేష్టవశాత్ బహుధా.

ఉదా: ఇష్టము $\frac{1}{2}$ దీనివర్గవర్గము $\frac{1}{16}$ దీనిని 8 చే గుణించ $\frac{1}{2}$ ఒకటికలుప $\frac{3}{2}$ ఇది మొదటి రాశి. ఇష్టము $\frac{1}{2}$ యొక్క ఘనము $\frac{1}{8}$ రెండవరాశి.

ఇష్టము 2 అయినచో వర్గవర్గము 16 దీనిని 8 చే గుణించ 128 ఒకటికలుప 129 మొదటిరాశి. ఇష్టము 2 యొక్క ఘనము 8 దీనిని 8 చే గుణించ 64 రెండవరాశి.

ఇష్టము 3 అయినచో 649, 216 రాసులు. ఇట్లు ఇష్టవశమువలన అనంతవిధములు అగును.

ఉపపత్తి: ఇచట (1) య + 1 (2) క రాసులు కల్పింపబడెను.

వీటివర్గయోగ వర్గాంతరములు $(య+1)^2\pm క^2=(య^2+2య+1)\pm క^2$

లీలావతీ వర్గ ప్రకృతి సూత్రము చే $\frac{1}{2ఇ}$ దీనిని ఇష్టసంఖ్యగా కల్పించి చేయగా క మూలము కనిష్ఠమూలము. పెంచిన సంఖ్యామూలము జ్యేష్ఠమూలమున్న అగును.

ఇచట గుణకము $\frac{1}{4}$ క్షేపము 2 ఇష్టసంఖ్య $\frac{1}{2ఇ}$ చే లీలావతీ సూత్రప్రకారము క్షేపము 8 ను ఇష్టసంఖ్య $\frac{1}{2ఇ}$ చే భాగింప 4 ఇ' ఇచట ఇష్టసంఖ్యను తీసివేయగా $\frac{8ఇ^2-1}{2ఇ}$ దీనిని అర్ధించి $\frac{8ఇ^2-1}{4ఇ}$ దీనిని గుణకము $\frac{1}{4}$ యొక్క మూలము $\frac{1}{2}$ చే భాగింప $\frac{8ఇ^2-1}{2ఇ}$ ఇది కనిష్ఠమూలము. కావున క $=\frac{8ఇ^2-1}{2ఇ}$ అగుచున్నది. $\frac{8ఇ^2+1}{4ఇ}$ ఇది జ్యేష్ఠమూలము. ఇచట జ్యేష్ఠమూలముతో పని లేదు.

పూర్వము $య=\frac{1}{2}క^2+1$ అని సాధింపబడినది. కావున

$\because క=\frac{8ఇ^2-1}{2ఇ}\ \therefore య=\left(\frac{8ఇ^2-1}{2ఇ}\right)^2\frac{1}{2}+1$ అగుచున్నది. దీనిచే "ఇష్టకృతిరష్టగుణితే" త్యాది సూత్రము (112 వ శ్లో) యొక్క ఉపపత్తి స్పష్టమగుచున్నది. (111 శ్లో. 2 వ) "రూపం ద్విగుణేష్టహృత" మిత్యాది ప్రకారోపపత్తి

(1) య (2) 1 ఈ రెండును రాసులుగ కల్పింపబడినవి.

$య^2+1^2-1=య^2$ ఇట్లు ఒక పక్షము సరిపడుచున్నది. అట్లు $య^2-1^2-1=య^2-2$ ఇది ఒక వర్గసంఖ్య యొక్క వర్గము కావలయును. $\therefore య^2-2=క^2$ అనుకొనగా $య^2=క^2+2$ అగుచున్నది.

ఇచట $క^2+2$ దీనికి సమీకరణోపపత్తియందువలె '2 ఇ' ఇష్టసంఖ్య కల్పించి "ఇష్టభక్తో ద్విధా క్షేపః" ఇత్యాది సూత్రముచే చేయగా జ్యేష్ఠమూలము,

$\frac{2+2ఇ^2}{2ఇ}=\frac{1}{2ఇ}+ఇ$ ఇది "యా" సమమగుచున్నది. కావున $\frac{1}{2ఇ}+ఇ,\ 1$ ఇవి రాసులగుచున్నవి.

అథవా సూత్రమ్.

112 శ్లో. ఇష్టస్య వర్గవర్గో ఘనశ్చ తావష్టసంగుణౌ ప్రథమః॥
సైకౌ రాశీస్యాతా మేవంవ్యక్తే ఽథవాఽవ్యక్తే॥ 3॥

టీ॥ ఇష్టస్య = ఇష్టసంఖ్యయొక్క, వర్గవర్గః = వర్గవర్గము, (చతుర్ఘాతము) ఘనశ్చ = ఘనమున్ను, తౌ = ఆరెండును అష్టసంగుణౌ = 8 చే గుణింపబడవలయును. ప్రథమః = మొదటిది (8 చే గుణింపబడిన వర్గవర్గము) సైకః = ఒకటితో కూడినది కావలయును. ఏవంవ్యక్తే అథవా అవ్యక్తే రాశీస్యాతాం = ఇట్లు వ్యక్తగణితమందుగాని, అవ్యక్తగణితమందుగాని రాసులు అగును. [illegible]

స్వా॥ ఇష్టమ్ అస్య వర్గవర్గః అష్టఘ్నః సైకో జాతః ప్రథమో రాశిః పునరిష్టమ్ అస్య ఘనః అష్టగుణో జాతో ద్వితీయో రాశిః ఏవం జాతౌ రాశీ, అథవా కేనేష్టేన [illegible] ద్వికేన [illegible], త్రికేణ [illegible], ఏవమనన్త్యా వ్యక్తే విప్రాశ్నో స్యాతాం [illegible]

ఉదా॥ ఇష్టము $\frac{1}{2}$ దీని వర్గవర్గము $\frac{1}{16}$ దీనిని 8 చే గుణింప $\frac{1}{2}$ ఒకటి కలుప $\frac{3}{2}$ ఇది మొదటి రాశి. ఇష్టము $\frac{1}{2}$ యొక్క ఘనము $\frac{1}{8}$ రెండవ రాశి.

ఇష్టము 2 అనుకొన వర్గవర్గము 16 దీనిని 8 చే గుణింప 128 ఒకటి కలుప 129 మొదటి రాశి. ఇష్టము 2 యొక్క ఘనము 8 దీనిని 8 చే గుణింప 64 రెండవ రాశి.

ఇష్టము 3 అనుకొన 649, 216 రాసులు. ఇట్లు ఇష్టవశమున అనంతరాసులగును.

ఉపపత్తి :- ఇచట (1) $య+1$ (2) క రాసులుగ కల్పింపబడెను.

వీటి వర్గయోగము వర్గాంతరము $(య+1)^2\pm క^2=(య^2+2య+1)\pm క^2$

[illegible]

పాటీసూత్రోపమం బీజం గూఢమిత్యవభాసతే।
నాస్తి గూఢమమూఢానాం నైవ షోఢోక్తమేకధా॥ 3॥
అస్తి త్రైరాశికం పాటీ బీజం చ విమలా మతిః।
కిమజ్ఞాతం సుబుద్ధీనామతో మందార్థముచ్యతే॥ 3॥

ఇతివర్గకర్మ

[illegible]

ఇతి 8 ప్రకరణము వర్గకర్మ

9 ప్రకరణము.

గుణకర్మ.

తత్ర దృష్టమూలజాతౌ కరణసూత్రం వృత్తద్వయం

గుణఘ్నమూలోనయుతే స్వరాశే ద్దృష్టస్య యుక్తస్య గుణార్ధకృత్యాః।
మూలం గుణార్ధేన యుతం విహీనం వర్గీకృతం ప్రష్టురభీష్టరాశిః॥ 1॥
యది లవైర్ఊనయుతస్స రాశి రేకేన భాగోనయుతేన భక్త్వా।
దృశ్యం తథా మూలగుణం చ తాభ్యాం సాధ్యస్తతః ప్రోక్తవదేవ రాశిః॥ 2॥

[illegible]

[illegible]

(2) [illegible]

113. [illegible] (1) [illegible]

(2) [illegible]

[illegible]

$$\therefore \text{యా} \mp \frac{\text{గు}}{2} = \sqrt{\text{దృ} + \left(\frac{\text{గు}}{2}\right)^2}$$

[illegible]

$$\therefore \text{యా} = \sqrt{\text{దృ} + \left(\frac{\text{గు}}{2}\right)^2} + \frac{\text{గు}}{2}$$

$$\therefore \text{యా}^2 = \left\{ \sqrt{\text{దృ} + \left(\frac{\text{గు}}{2}\right)^2} \pm \frac{\text{గు}}{2} \right\}^2 = \text{[illegible]}$$

[illegible]

(2) [illegible]

[illegible]

$$\therefore \text{యా}^2 = \left\{ \sqrt{\text{దృ} + \left(\frac{\text{గు}}{2}\right)^2} \pm \frac{\text{గు}}{2} \right\}^2 \text{[illegible]}$$

(1) మూలే సదృశ్యే నాయకమణురాహరణమ్.

బాలే మరాళకులమూలదళాని సప్త తీరే విలాసభరమంథరగాణ్యపశ్యం।
కుర్వచ్చ కేలికలహం కలహంసయుగ్మం శేషం జలే వద మరాళకుల
ప్రమాణం॥ ౬౬॥

న్యాసః। మూలగుణకః ౭/౨ దృష్టమ్ ౨, దృష్టస్యాస్య ౨ గుణార్ధకృతేశ్చ ౪౯/౧౬ యుక్తస్య ౮౧/౧౬ మూలమ్ ౯/౪ గుణార్ధేన ౭/౪ యుతం ౧౬/౪ వర్గీకృతం జాతం హంసకులమానమ్ ౧౬.

తా॥ బాలా! ఒకహంసలగుంపులోని గల హంసలసంఖ్యయొక్క వర్గమూలమును అర్ధించి 7 చే గుణించగా వచ్చినన్ని హంసలు అనగా మూలసంఖ్యను 7/2 చే గుణించగా వచ్చినన్ని హంసలు అతివిలాసముచే మెల్లగ ఒడ్డున తిరుగుచున్నవి. మిగిలినవి రెండు. రెండు హంసలు క్రీడాకలహము చేయుచున్నవి. హంసలెన్ని యుండును?

ఇచట హంససంఖ్యయొక్క మూలగుణకము 7/2 గుణకము దృష్టసంఖ్య హంసలు 2 హంసల గుణకగుణితమూలసంఖ్యను తీసివేయగా దృష్టము 2 అగుచున్నది. కావున (1) వర్గమూలప్రకారము గుణకము 7/2 అర్ధించి 7/4 దీనివర్గము 49/16 దృష్టము 2 ను కలుప 81/16 దీనిమూలము 9/4 దీనిని గుణకార్ధము 7/4 ను కలుప 4 దీనిని వర్గించిన 16 ఇది రాశియగుచున్నది. అనగా $\left\{\sqrt{\left(\frac{7}{4}\right)^2+\frac{2}{1}}+\frac{7}{2\times 2}\right\}^2$

$$=\left(\sqrt{\frac{49}{16}+\frac{2}{1}}+\frac{7}{4}\right)^2=\left(\sqrt{\frac{81}{16}}+\frac{7}{4}\right)^2=\left(\frac{9}{4}+\frac{7}{4}\right)^2=16$$

అగును. ఈ 16 మూలము 4 ను 7/2 చే గుణించిన 14 రాగా దీనిని తీసివేయ 2 దృశ్యము.

(2) మూలయుతే దృశ్యే ఉదాహరణం

స్వపదైర్నవభిర్యుక్తః స్యాత్సప్తాశీతికం వద।
తం రాశిం వేత్సి చేద్బాలే వ్యక్తం గణితం తావకం॥ ౬౭॥

మూలగుణః ౯ దృశ్యం ౧౨౪౦ గుణార్ధం ౯/౨ అస్య కృత్యా ౮౧/౪ యుక్తం జాతం ౫౦౪౧/౪ అస్య మూలం ౭౧/౨ గుణార్ధేన ౯/౨ అత్ర విహీనం ౬౨/౨ వర్గీకృతం ౩౮౪౪/౪ భేదే సత్యాప్తో జాతో రాశిః ౯౬౧

తా॥ విద్యాంసుడా! ఒకానొకసంఖ్యయందు దానియొక్క వర్గమూలము 9 చే గుణింపగా వచ్చు సంఖ్యను కలుపగా 1240 అయ్యెను. ఆసంఖ్యయెంత? చెప్పుము.

ఇచట గుణకగుణితమూలసంఖ్య రాశియందు కలుపబడెను. మూలగుణకము 9 దృష్టసంఖ్య 1240 గుణకార్ధము 9/2 దీనివర్గము చేయుటలో గుణకార్ధవర్గము 81/4 దీనిని దృష్టసంఖ్య 1240 ను కలుపగా 5041/4 దీనిమూలము 71/2 ఇందు 9/2 ను తీసివేయగా 31 దీనివర్గము 961 అగుచున్నది. ఇందు తొలుత గుణకగుణితమూలసంఖ్య కలుపబడినదగుటచేతనే గుణార్ధవర్గయుత దృష్టసంఖ్యయొక్క మూలమునుండి గుణార్ధము తీసివేయబడినది.

$$\left(\sqrt{\left(\frac{9}{2}\right)^2+1240}-\frac{9}{2}\right)^2=\left(\sqrt{\frac{81+4960}{4}}-\frac{9}{2}\right)^2=\left(\frac{71}{2}-\frac{9}{2}\right)^2=\left(\frac{62}{2}\right)^2$$
$$=31^2=961$$

(3) ఉదాహరణమ్.

యాతం హంసకులస్య మూలదశకం మేఘాగమే మానసం
ప్రోడ్డీయ స్థలపద్మినీవన మగాదష్టాంశకో ఖాత్తతః।
బాలే బాలమృణాలశాలిని జలే కేళిక్రియాలాలసం
దృష్టం హంసయుగత్రయం చ సకలం యూథస్య సంఖ్యాం వద॥ ౬౮॥

న్యాసః మూలగుణః ౧౦ అష్టాంశః ౧/౮ దృశ్యమ్ ౬ యథా హంసానాం యావత్ తావత్ అష్టాంశేన భాగోనేన ౭/౮ దృశ్యమూలగు

తథోక్తకరణేన జాతం దృశ్యం $\frac{౪౮}{౭}$ మూలగుణః $\frac{౮౦}{౭}$ గుణార్ధం $\frac{౪౦}{౭}$ అస్య కృత్యా $\frac{౧౬౦౦}{౪౯}$ యుక్తం $\frac{౧౯౩౬}{౪౯}$ అస్య మూలం $\frac{౪౪}{౭}$ గుణార్ధేన $\frac{౪౦}{౭}$ యుతం ౧౨ వర్గీకృతం జాతో హంసరాశిః ౧౪౪

తా॥ [illegible] 10 [illegible] సంఖ్యను చెప్పుము.

[illegible]

మూలగుణకము 10 రాశ్యంశము $\frac{1}{8}$ దృష్టసంఖ్య 6

[illegible] 1 [illegible] దృష్టసంఖ్యను భాగించి [illegible] చేయవలెను. అట్లు చేయగా $\frac{1}{1}-\frac{1}{8}=\frac{7}{8}$ గాన $\frac{10}{1}\div\frac{7}{8}=\frac{80}{7}$ = గు అట్లు $\frac{6}{1}\div\frac{7}{8}=\frac{48}{7}$ = దృ అగుచున్నది. [illegible] చేయగా రాశి [illegible]

ఎట్లనగా: $\left\{\sqrt{\left(\frac{80}{7\times2}\right)^2+\frac{48}{7}}+\frac{80}{7\times2}\right\}^2=\left(\sqrt{\frac{1600}{49}+\frac{336}{49}}+\frac{40}{7}\right)^2$

$=\left(\frac{44+40}{7}\right)^2=12^2=144$ రాశి హంససంఖ్య

(౪) ఉదాహరణమ్.

పార్థః కర్ణవధాయ మార్గణగణం క్రుద్ధో రణే సందధే।
తస్యార్ధేన నివార్య తచ్ఛరగణం మూలైశ్చతుర్భిర్హయాన్।
శల్యం షడ్భిరథేషుభిస్త్రిభిరపి ఛత్రం ధ్వజం కార్ముకం
చిచ్ఛేదాస్య శిరః శరేణ కతి తే యానర్జునః సందధే॥ ౭౫॥

న్యాసః, భాగః $\frac{1}{2}$ మూలగుణకః ౪ దృశ్యమ్ ౧౦ యథోక్తకరణేన జాతం బాణమానం ౧౦౦

తా॥ [illegible] అర్జునుడు [illegible] ఎన్ని బాణములను సంధించెను? [illegible]

ఇచట మూలగుణకము 4 రాశ్యంశము $\frac{1}{2}$ దృశ్యము 10

[illegible] అట్లు చేయగా $4\div\frac{1}{2}=\frac{8}{1}=8$, $\frac{10}{1}\div\frac{1}{2}=20$ = దృశ్యం [illegible] $\frac{1}{1}-\frac{1}{2}=\frac{1}{2}$ [illegible] $\frac{1}{2}$ చేత భాగింపబడినది యని గ్రహింపవలెను

$$\left\{\sqrt{\frac{20}{1}+\left(\frac{8}{2}\right)^2}+\frac{8}{2}\right\}^2=(\sqrt{36}+4)^2=100 \text{ బాణసంఖ్య.}$$

(౫ ఉదాహరణం)

అపిచ,

అలికులదలమూలం మాలతీం యాతమష్టౌ
నిఖిలనవమభాగాశ్చాలినీ భృంగమేకం।
నిశి పరిమలలుబ్ధం పద్మమధ్యే నిరుద్ధం
ప్రతిరణతి రణంతం బ్రూహి కాంతేఽలిసంఖ్యాం॥ ౭౬॥

తా॥ [illegible]

మొక్క ఇట్టిదగుచో తెలియబడుచున్న యాదృశమొక్క రాశియగు పురమొట్టిదగుదనెను, బాలికా! భక్తియుక్తసంఖ్యను చెప్పుము.

వా. భా. అత్రోద్దిష్టరాశేః పరాంశోద్దిష్టకం రాశ్యర్ధమూలంచ రాశేః ఋణం రూపద్వయం దృశ్యం. ఏతద్విగుణం దృశ్యం చాదితం రాశ్యర్ధస్య భవతి. తత్రాపి రాశ్యంశార్ధం రాశ్యంశస్యార్ధ స్యాదితి భాగస్యైవ. తథాన్యాసః॥

మూలగుణః $\frac{1}{2}$ భాగః $\frac{1}{2}$ దృశ్యమ్ ౧ (రాశ్యర్ధస్యస్యాదితి భాగస్యాపి) అతః ప్రాగ్వల్లబ్ధం రాశిదలం ౯ ఏతద్ద్విగుణిత మూలగుణనాయమ్ ౭౨ ఉద్దిష్టరాశ్యంశమూలపక్షేన మూలగుణం దృశ్యం చ విభజ్య సాధయా రాశ్యంశాన్యథా॥

ఉదాహరణమునందు రాశ్యంశము $\frac{1}{8}$ యగు రాశ్యర్ధమూలమును రాశివలన తీసివేయగా 2 దృష్టసంఖ్య యగుచున్నది. ఇచట రాశ్యర్ధమూలము తీసివేయబడుటచేత రాశ్యర్ధమును సాధించి రాశ్యర్ధమును రెట్టించినచో రాశి యగునని తెలియును. కావున రాశిసంబంధములగు భాగములను దృశ్యమును రాశ్యర్ధమునకు సాధించుకొనవలయును. అందుచే రాశ్యర్ధము సాధింపవలయును.

పరిశ్రేణిరాశి యొక్క $\frac{1}{8}$ భాగములచే నంకసంఖ్య యగుచో అనుకున్నను అర్థంబెనను. రాశ్యర్ధము యొక్క $\frac{1}{8}$ భాగములనైనను సమానమే యగుచున్నది.

ఎట్లనగా! రాశి = య అనుకొందము $\frac{\text{య}}{1}$లో $\frac{8}{8}$ = $\frac{\text{య}\ 8}{8}$ దీనిని అర్థింప $\frac{\text{య}\ 8}{8 \times 2}$ అగుచున్నది. ఇట్లు రాశ్యర్ధము $\frac{\text{య}}{2}$లో $\frac{8}{8}$ = $\frac{\text{య} \times 8}{8 \times 2}$ అగుచున్నది.

కావున రాశ్యర్ధమును రాశిగ భావించి గణితము చేయునప్పుడు రాశిభాగములను రాశ్యర్ధమునకు మార్పుచేయవక్కఱలేదు. దృష్టసంఖ్య 2 రాశివలనిది గావున రాశ్యర్ధమునకు ద్విగుణించవలయును. ఇట్లు రాశ్యర్ధమూలము రాశివలన తీసివేయబడి నది. కావున రాశ్యర్ధమును సాధింపవలెనుచో రాశ్యర్ధమునకు రాశ్యర్ధమూలము యొక్క నెగు తీసివేయబడినది యని తెలియవలసియున్నది. కావున రాశ్యర్ధ గుణ

కము $\frac{1}{2}$ అగుచున్నది. ఇట్లు గుణకదృశ్యములనర్ధించి గు $\frac{1}{2}$ దృ 1 రాశ్యంశము $\frac{1}{8}$ రాశ్యర్ధాంశములు. కావున $(1-\frac{1}{8})$ చే గుణకదృశ్యములు భాగించి గు $\frac{4}{7}$, దృశ్యము $\frac{8}{7}$.

ఇపుడు $\left\{\sqrt{\frac{9}{1}+\left(\frac{9}{4}\right)^2}+\frac{9}{4}\right\}^2=\left(\sqrt{\frac{225}{16}}+\frac{9}{4}\right)^2=6^2=36$ రాశ్యర్ధము దీనిని ద్విగుణించిన 72 రాశియగుచున్నది.

ఇట్లు రాశియొక్క ఒకానొకయంశముయొక్క మూలము రాశివలన తీసిన యెడల ఉదాహరణమునందు మూలగుణకమును దృశ్యమును తద్ధరించి దానిచే రాశ్యంశమునకు రాశియగు నేయంగవలయును.

౬ ఉదాహరణము.

యో రాశిరష్టాదశభిః స్వమూలై రాశేస్త్రిభాగేన సమన్వితశ్చ।
జాతం శతద్వాదశకం తమాశు జానీహి పాటీగణితజ్ఞ రాశిమ్॥ ౭౭॥

న్యాసః. మూలగుణః ౧౮ భాగః $\frac{1}{3}$ దృశ్యమ్ ౧౨౦౦

అత్ర సైకభాగయుతేన $\frac{4}{3}$ మూలగుణం దృశ్యం చ భక్త్వా ప్రాగ్వ జ్జాతో రాశిః ౫౭౬॥

ఇతి గుణకర్మ

తా॥ ఏకానొకసంఖ్యయొక్క మూలమును 18 చే గుణించగా వచ్చు సంఖ్యను రాశిలోని 3 వ భాగమును రాశియందు కలుప 1200 అగుచున్నది. పాటీగణిత తెలియునవారు ఆసంఖ్యను తెలియుము.

ఈ ఉదాహరణమునందు గుణగుణితమూలసంఖ్యను రాశ్యంశమును రాశి యందు కలుపగా వచ్చుసంఖ్య దృశ్యమగుచున్నది.

మూలగుణకము 18 రాశ్యంశము $\frac{1}{3}$ దృశ్యము 1200 ఇపుడు $(1+\frac{1}{3})$ చే భాగించి సంక్షేపించబడిన దృశ్యగుణకములు దృ = 900 గు = $\frac{27}{2}$ కావున

$$\left\{\sqrt{900+\left(\frac{27}{4}\right)^2}-\frac{27}{4}\right\}^2=\left(\sqrt{\frac{15129}{16}}-\frac{27}{4}\right)^2=$$

$$\left(\frac{123-27}{4}\right)^2=\left(\frac{96}{4}\right)^2=24^2$$

24 యొక్క వర్గము 576 అభీష్టసంఖ్య యగుచున్నది.

ఇతి ౩ పరికర్మము గుణకర్మ.

10 ప్రకరణము.

త్రైరాశికము—అనుపాతము

114. ప్ర. (1) [illegible]

(2) [illegible]

(3) [illegible]

అనుపాతశబ్దార్థము :— [illegible]

[illegible]

[illegible]

$3 \times 5 = 15$

$8 \times 5 = 40$

[illegible]

[illegible]

$3 \div 15 = 8 \div 40$ లేక $3 : 15 : : 8 : 40$

[illegible]

[illegible]

15 : 3 : : 40 : 8 [illegible]

[illegible]

3 : 40 : : 8 : 15

[illegible] 40 : 8 : : 15 : 3 [illegible]

[illegible]

ఇందు 3 : 15 : : 8 : 40 ఇది క్రమనిష్పత్తి

40 : 8 : : 15 : 3 ఇది వ్యుత్క్రమనిష్పత్తి

[illegible]

3 : 8 : : 15 : 40 [illegible]

(4) [illegible]

[illegible]

3 : 15 : : 8 : 40 ఇది [illegible]

3 : 15 : : 9 : 45 ఇది [illegible]

[illegible]

[illegible]

(5) [illegible]

[illegible] 3, 8 [illegible] 15, 40 [illegible]

(6) [illegible]

[illegible]

[illegible]

8 : 40 : : 3 : 15 లేక $\frac{40}{8}$ = $\frac{15}{3}$

[illegible] 40 : 8 : : 15 : 3 లేక $\frac{8}{40}$ = $\frac{3}{15}$ [illegible]

[illegible]

ఇందు 3 : 15 : : 8 : 40 ఇది [illegible]

40 : 8 : : 15 : 3 ఇది [illegible]

[illegible]

3 : 8 : : 15 : 40 లేక $\frac{3}{8}$ = $\frac{15}{40}$ ఇది [illegible]

(4) [illegible]

[illegible]

3 : 15 : : 8 : 40 ఇది [illegible]

3 : 15 : : 9 : 45 ఇది [illegible]

[illegible]

[illegible]

(5) [illegible]

[illegible] 3, 8 [illegible] 15, 40 [illegible]

[illegible]

(6) [illegible]

[illegible]

[illegible]

అథ త్రైరాశికకరణసూత్రం వృత్తమ్

ప్రమాణమిచ్ఛా చ సమానజాతీ ఆద్యంతయోస్తత్ఫలమన్యజాతి।
మధ్యే తదిచ్ఛాహతమాద్యహృత్స్యాదిచ్ఛాఫలం వ్యస్తవిధిర్విలోమే॥

[illegible]

[illegible]

115. [illegible]

(2) [illegible]

[illegible]

(3) [illegible]

ఉదాహరణమ్.

కుంకుమస్య సదలం పలద్వయం నిష్కసప్తమలవైస్త్రిభిర్యది।
ప్రాప్యతే సపది మే వణిగ్వర బ్రూహి నిష్కనవకేన కిం తతః॥ ౭౫॥

[illegible]

[illegible]

ఉదాహరణమ్ ౨.

[illegible] ॥ ౭౬॥

[illegible]

ఇచ్చిన ధనము ప్రమాణఫలముగానున్నది. అట్లు వ్రాసినయెడల ప్రమాణఫలమును గుణింపగా వచ్చిన ప్రమాణరాశిచే భాగించి ఇచ్ఛారాశిని గుణింపవలయును. అటులనే ఆచార్యులవారు ఆలోచించి చెప్పినది వ్రాసిచెప్పుచున్నారు.

ప్రమాణరాశి 63 ప్రమాణఫలము 104 ఇచ్ఛారాశి $12\frac{1}{4}$

$$\therefore \frac{12\frac{1}{4}\times 104}{63} = \frac{\frac{49}{4}\times 104}{63} = \frac{49\times 26}{63} = \frac{7\times 26}{9} = 20\frac{2}{9}$$ నిష్కములు.

అనగా 20 నిష్కములు, 3 ద్రమ్మములు, 8 పణములు, 3 కాకిణులు, 11 వరాటకములు, వరాటకములో $\frac{1}{3}$ వంతున్ను వెలయగుచున్నది. అని తెలియవలెను.

ఉదాహరణమ్ 3

ద్రమ్మద్వయేన సాష్టాంశా శాలితండులమానికా।
లభ్యా చేత్పణసప్తత్యా తదా కిం కథయాశు మే॥ ౮౦॥

అత్ర ప్రమాణస్య సజాతీయకరణార్థం ద్రమ్మద్వయస్య పణీకృతస్య న్యాసః. ౩౨, $\frac{9}{8}$, ౭౦, లబ్ధమానికే ౨ అష్టకః పృష్ఠ ౨.

ఓ! 2 ద్రమ్మములకు బియ్యము $1\frac{1}{8}$ మానిక వచ్చుచున్నది. అట్లయిన 70 పణములకు ఎంతబియ్యమువచ్చునో శీఘ్రముగ చెప్పుము. ప్రమాణరాశి 2 ద్రమ్మములు, ప్రమాణఫలము $1\frac{1}{8}$ మానిక. ఇచ్ఛారాశి 70 పణములు. ఇచట ప్రమాణరాశియు, ఇచ్ఛారాశియు ధనజాతిలోనివైనను ఒకటి ద్రమ్మజాతియు రెండవది పణజాతియు నగుటచే భిన్నజాతీయములైనవి. కావున రెంటిని ఒకద్రమ్మజాతిలోనిది గాని లేక ఒకపణజాతిలోనిది గాని మార్చుటచే ఒకజాతిగలవిగ చేయవలయును. కావున ద్రమ్మములను పణములుగ మార్చగా

ప్రమాణరాశి 32 పణములు ప్రమాణఫలము $\frac{9}{8}$ మానిక ఇచ్ఛారాశి 70 పణములు,

$$\therefore \frac{\frac{9}{8}\times 70}{32} = \frac{70\times 9}{8\times 32} = \frac{35\times 9}{4\times 32} = \frac{315}{128} = 2\frac{59}{128}$$

అనగా 2 మానికలు, 7 సేర్లు, 1 కుడుపము, 2 ప్రస్థములు, బియ్యము వచ్చును. లేక ఇచ్ఛారాశిని ద్రమ్మజాతిలోనికి మార్చగా

ప్ర రా 2 ద్రమ్మములు ప్ర ఫ $\frac{9}{8}$ మానిక ఇ రా $4\frac{3}{8}$ ద్రమ్మములు.

$$\therefore \frac{\frac{9}{8}\times\frac{35}{8}}{2} = \frac{9\times 35}{8\times 8\times 2} = \frac{315}{128} = 2\frac{59}{128}$$ పూర్వమువలెనే.

అథ వ్యస్తత్రైరాశికమ్

ఇచ్ఛావృద్ధౌ ఫలే హ్రాసో హ్రాసే వృద్ధిః ఫలస్య తు।
వ్యస్తం త్రైరాశికం తత్ర జ్ఞేయం గణితకోవిదైః॥ ౮౧॥

యద్యిచ్ఛావృద్ధౌ ఫలే హ్రాసః హ్రాసే వా ఫలవృద్ధిః స్యాత్ తత్ర వ్యస్తత్రైరాశికమ్।

తద్యథా।
జీవానాం వయసో మౌల్యే తౌల్యే వర్ణస్య హైమనే।
భాగహారే చ రాశీనాం వ్యస్తత్రైరాశికం భవేత్॥ ౮౨॥

116. ప్ర. (1) ఇదివరకు చూపబడిన అనుపాతత్రైరాశికములందు ప్రమాణరాశిని ప్రమాణఫలముతో గుణించి భాగించినట్లు ఇచ్ఛారాశి పెరిగినకొలది ఇచ్ఛాఫలము వృద్ధిపొందును, ఇచ్ఛారాశి తగ్గినకొలది ఇచ్ఛాఫలము తగ్గును. అట్లుగాక ఇచ్ఛారాశి పెరిగినకొలది ఇచ్ఛాఫలము తగ్గుటయు ఇచ్ఛారాశి తగ్గినకొలది ఇచ్ఛాఫలము వృద్ధిపొందుటయు గలిగినయెడల వ్యస్తత్రైరాశిక మగును.

(2) జంతువులయొక్క వయస్సునకు మూల్యమును నిర్ణయించునప్పుడు. అనగా జంతువులకు యౌవనదశయందు ఎక్కువ మూల్యమున్ను వార్ధకము వచ్చినకొలది తక్కువగను మూల్య మేర్పడుచున్నది. కావున జంతువుల వయస్సునుబట్టి వెలనిర్ణయించునపుడు ఇచ్ఛారాశి వృద్ధిపొందినకొలది ఇచ్ఛాఫలము తగ్గుచుండును కావున నప్పుడు వ్యస్తత్రైరాశికము.

(3) వర్ణము సంబంధించిన బంగారవ్యవహారిక మందును అనగా బంగారమునకు వన్నె హెచ్చినకొలది విలువ హెచ్చును. కావున కొంతవన్నెగల బంగారమునకు వన్నె తక్కువగలదానిని కలిపినప్పుడు వన్నె హెచ్చినకొలది బంగారపు పరిమాణము తక్కువగుచున్నది. వన్నె తక్కువయగుచో ఎక్కువ పరిమాణముగల బంగారము వచ్చును కావున యిచట వ్యస్తత్రైరాశికము.

(4) భారవాహకముల యొక్క భారవాహకత్వమందును అనగా ఎద్దుల యందును వ్యస్తత్రైరాశికము అగును. అనగా భారవాహకములను కొలతలుగ చిన్న పరిమాణముచే కొలిచినచో పరిమితిసంఖ్య అధికమగును. పెద్దపరిమాణముచే కొలిచినచో పరిమితిసంఖ్య అల్పమగును అగుచున్నది. కావున అల్పపరిమాణముచే పరిమితిసంఖ్యలు హెచ్చి త్రైరాశికము చేయవలసినచో ఇచ్ఛావృద్ధి యందు ఫలహ్రాసము ఇచ్ఛాహ్రాసమందు ఫలవృద్ధియు గలుగును గావున యిట వ్యస్తత్రైరాశికము.

(5) ఇట్లు ఇచ్ఛారాశియొక్క వృద్ధియందు ఫలహ్రాసము, ఇచ్ఛారాశియొక్క హ్రాసమందు ఫలవృద్ధియు గలుగుటను వ్యస్తమనబడును. లోకవ్యవహారమునందు నిటువంటివి వ్యస్తత్రైరాశికమని గ్రహింపవలయును.

(6) వ్యస్తత్రైరాశికమునందు ప్రమాణఫలమును ప్రమాణరాశిచే గుణించి ఇచ్ఛారాశిచే భాగించిన ఇచ్ఛాఫలమగును. క్రిందనుదాహరణములందు స్పష్టముగ చూపబడును.

ఉదాహరణమ్

(౧) ప్రాప్నోతి చేత్ షోడశవత్సరా స్త్రీ ద్వాత్రింశతం వింశతివత్సరా కిమ్।
(౨) ద్విధూర్వహో నిష్కచతుష్కముక్షా ప్రాప్నోతి ధూఃషట్కవహస్తదా కిమ్॥ ౭౭॥

న్యాసః ౧౬, ౩౨, ౨౦ లబ్ధం నిష్కాః ౨౫ ద్రమ్మాః ౯ పణాః ౯ కాకిణ్యౌ ౨ వరాటకాః ౮

ద్వితీయన్యాసః ౨, ౪, ౬ లబ్ధం ౧ భాగాశ్చ $\frac{౧}{౩}$

తా॥ (1) 16 సంవత్సరముల వయస్సుగలిగిన స్త్రీకి 32 నిష్కములవెల కలిగినయెడల 20 సంవత్సరముల వయస్సుగలదానికి ఎంతవెల వచ్చును?

(2) రెండు భారములను వహించినవృషభము 4 నిష్కములు కూలిగొనుచున్నది. అట్లయినచో 6 భారములను వహించినవృషభమునకు కూలియెంత యగును?

(వయస్సుబట్టి గాని బలమునుబట్టి గాని వయస్సునకు విలువ హెచ్చుటలేదు. 16 సంవత్సరముల వయస్సుగలదానికి "తారుణ్యము" గలదని వ్యవహరించు చున్నారు. కనుక ఆచార్యులవారు 'భారము' అని వ్యవహరించిరి. అనగా రెండు భారముల కెద్దునకు కూలి 4 మాడలు అయినచో 6 భారముల కెద్దునకు ఎన్ని మాడలు అగును? అని ప్రశ్నించుచున్నారు.)

పైప్రశ్నలయందు వయస్సు హెచ్చినకొలది మూల్యము తగ్గుచుండును గావున వయస్సునుబట్టి మూల్యమును నిర్ణయింపవలసినప్పుడు వ్యస్తత్రైరాశికము చేయవలయును.

(1) ఉదా 16 : 32 : : 20 : ఏ ఇది వ్యస్తత్రైరాశికము కావున

$$\frac{16 \times 32}{20} = \frac{32 \times 4}{5} = \frac{128}{5}$$ $25\frac{3}{5}$ నిష్కములు

(2) ఉదా 2 : 4 : : 6 : ఏ ఇదియును వ్యస్తత్రైరాశికము కావున

$$\frac{4 \times 2}{6} = \frac{4}{3} = 1\frac{1}{3}$$ నిష్కములు అగుచున్నవి

2 ఉదాహరణమ్

దశవర్ణం సువర్ణం చేత్ గద్యాణకమవాప్యతే।
నిష్కేణ తిథివర్ణం తు తదా వద కియన్మితమ్॥ ౭౮.

న్యాసః ౧౦, ౧, ౧౫ లబ్ధమ్ $\frac{౨}{౩}$

తా॥ ఒక నిష్కమునకు 10 వన్నెగల బంగారము 1 గద్యాణకము అనగా 48 గురిగింజల యెత్తు వచ్చుచున్నది. అట్లయినచో 15 వన్నెగల బంగారము ఒక నిష్కమునకు ఎంతవచ్చును?

ప్రమాణము 10 పట్టములు ప్రమాణఫలము 48 గుంజలు ఇచ్ఛారాశి 15 పట్టములు.

$$\therefore \frac{10 \times 48}{15} = \frac{2 \times 48}{3} = \frac{96}{3} = 32$$ గుంజలయెత్తు వచ్చును.

4 ఉదాహరణం

సప్తార్ధ కేసరపలేన రాశౌ పణ్యస్య పణ్యమాపికే|
యదిమాపకశతం జాతం నిష్కాణాంచార్ధ కేసరే॥ ౩౭॥

న్యాసః 2, ౧౦౦, ౫ లబ్ధం ౧౪౦

ఇతి త్రైరాశికం

టీ॥ ఒక కొనకొశ ద్రవ్యరాశిని 7 అర్ధకర్షముల కుంకుమపుష్పమునుచే కొలచినచో 100 పణమానములగునది యగును. అట్లయితే 5 అర్ధకర్షములు కుంకుమపుష్పమునుచే కొలచినయెడల ఎన్ని పణమానములగునది యగును ?

సమాధానము $\frac{7 \times 100}{5} = 7 \times 20 = 140$ పణమానములగునది యగును.

117. ప్ర. ఇట్లే త్రైరాశికమునకు కొన్ని ఉదాహరణములు చూపబడుచున్నవి.

(1) ఒకపనిని 10 మనుష్యులు 6 గంటలకాలములో చేయుచున్నారు. అపనిని 15 గురు మనుష్యులు ఎంతకాలములో చేయుదురు ?

(2) ఒకభూమియందలి పంటను 20 మంది మనుష్యులు 5 రోజులు కోయుదురు. 25 గురు మనుష్యులు ఎన్నిదినములకు కోయుదురు ?

(3) ఒకగంటకు 30 మైళ్ళు నడచుమోటారుబండిచే ఒకగ్రామమును 18 గంటలకు చేరుదుము. ఆగ్రామమును గంటకు 40 మైళ్ళు నడచుమోటారుచే ఎంతకాలమునకు చేరుదుము.

(4) ఒకభూమిని 16 ఎద్దులు 14 రోజులలో దున్నును. 32 ఎద్దులు ఎన్నిరోజులలో ఆభూమిని దున్నును ?

(5) 24 మణుగుల బియ్యము 6 గురు మనుష్యులుగల సంసారమునకు 32 రోజులవరకు వచ్చును. 8 మనుష్యులుగల సంసారమునందు ఎన్నిరోజులు వచ్చును ?

(6) ఒక్కొక్క రోజునందును రోజునకు 4 గంటలకాలము 30 దినములు పనిచేసి 100 మనుష్యులు త్రవ్వబడిన చెరువును అదేమోతాదులో రోజునకు 8 గంటలు కాలముపనిచేసి ఎందరు త్రవ్వుదురు.

(7) 5 గజములు చుట్టుకొలతగల చక్రమును ఒకప్రదేశమునుండి మరియొక ప్రదేశమునకు నడిపించునప్పుడు 352 పర్యాయములు ఆచక్రము తిరిగినచో 10 గజములు చుట్టుకొలతగల చక్రము ఎన్ని పర్యాయములు తిరుగును ?

(8) ఒకప్రదేశమునందు చదునుచేయుటకు 3 చతురస్రపుటడుగులుగల రాళ్లు 88 పట్టుచున్నవి. అప్రదేశమునందు 8 చతురస్రపుటడుగులుగల రాళ్లు ఎన్ని పట్టును ?

ఇట్లు ఇచ్ఛారాశి వృద్ధియగునప్పుడు ఇచ్ఛాఫలము తగ్గుటయు ఇచ్ఛారాశి తగ్గినప్పుడు ఇచ్ఛాఫలము పెరుగుటయును కొన్నిటకలుగును. అట్టి ప్రశ్నలున్నయెడ వ్యస్తత్రైరాశికవిధమును ముందుగా లీలావతీకారుడు తెలియపరచెను. సామాన్యముగ గణితవిధమును గాని యీ త్రైరాశికమును సంబంధించినవిధము వర్ణించెను. అందు ప్రమాణరాశికిని ఇచ్ఛారాశికిని సామ్యమున్నయెడల త్రైరాశికము పొసగును. కావున తెలిసిన ప్రమాణేచ్ఛారాశులకు సామ్యమున్నదియు లేనిదియు విచారించి పిమ్మట సాధారణ త్రైరాశికమైనదియు వ్యస్తత్రైరాశికమైనదియు గమనించి గణితము చేయవలయును.

త్రైరాశికప్రశ్నలు

(1) ఒకతులం బంగారమునకు రూ 30 అ 4 పై 6 లు అయితే 3 చిన్నములు 2 గురివింజల ఎత్తుబంగారమునకు వెలయెంతయగును ?

(2) ఒకకాసు (20 చిన్నములు) బంగారమునకు వెల $19\frac{2}{3}$ రూపాయిలయితే $7\frac{1}{8}$ చిన్నములయెత్తు బంగారమునకు వెలయెంతయగును ?

(3) ఒకతులం కస్తూరి రూ 45.4 వెలయగుచో తు 0.48 కస్తూరికి ఎంత వెలయగును ?

(4) 8½ తోలాలకు 5¾ పైసా వెలయగుచున్నచో 282 తోలాలకు ఎన్ని పైసలు వెలయగును ?

(5) ఒక తోలాకు పైసలు 13,3 వెలయగుచుండి 50 తోలాలకు ఎన్ని పైసలు వెలయగును ?

(6) 2⅓ [illegible] 1 [illegible] ½ [illegible] 75 తోలాలు [illegible] ఎంతయగును ?

(7) [illegible] 8 [illegible] 5 [illegible] 10 గల [illegible] 35 అ 8 పై 9 [illegible] 125 అ 7 పై 3 [illegible] ఎంత [illegible] ?

(8) [illegible] 1 [illegible] 9 అ 8 పై 3 [illegible] 125 [illegible] ?

(9) [illegible] 4287 [illegible] 1 [illegible] 0 అ 7 పై 3½ [illegible] ?

(10) [illegible] 3 [illegible] 30155,5 [illegible] ఎంత [illegible] ?

(11) [illegible] 1 [illegible] 0 అ 5 పై 4 [illegible] 558 [illegible] ?

(12) [illegible] 9 గల [illegible] 0 అ 10 పై 6 [illegible] 36 [illegible] ఎంతయగును ?

(13) 23 [illegible] 1 [illegible] 7 అ 5 పై 9 [illegible] ఎంత [illegible] ?

(14) 8 పైసలకు 10 పైసలు [illegible] 385 పైసలు [illegible] ఎన్ని [illegible] ?

(15) 9 [illegible] 97⅔ [illegible] 53 [illegible] ఎంత [illegible] ?

(16) [illegible] 100 [illegible] 3½ [illegible] 3337 [illegible] ఎంత [illegible] ?

(17) [illegible] 100 [illegible] 1,8 [illegible] ఎంత [illegible] ?

(18) 100 [illegible] 1 [illegible] 6 అ 3 పై 8 [illegible] 135.48 [illegible].

(19) [illegible] 8 పైసలకు 987, 85 [illegible] 78 పైసలు 7 [illegible] 5 [illegible] ఎంతయగును ?

(20) 5 [illegible] 7 [illegible] 15 [illegible] ఎన్ని గంటలలో [illegible] ?

(21) [illegible] 30 గంటలలో [illegible] 45 గంటలలో [illegible] ఎన్ని గంటలలో [illegible] ?

[illegible] 1 గంటకు [illegible] $\frac{1}{30}$ [illegible]. అట్లు గంటకు [illegible] $\frac{1}{45}$ [illegible],

[illegible] $\frac{1}{30} - \frac{1}{45} = \frac{3-2}{90} = \frac{1}{90}$ [illegible]

1 గంటకు [illegible] 90 గంటలు [illegible] త్రైరాశికము [illegible].

(22) [illegible] 10 [illegible] 15 [illegible]

[illegible]

[illegible] $\frac{1}{10}$ [illegible]

[illegible] $\frac{1}{15}$ [illegible]

[illegible] $\frac{1}{10} + \frac{1}{15} = \frac{3+2}{30} = \frac{5}{30} = \frac{1}{6}$ [illegible]

[illegible]

ఇది 10 ప్రకరణము త్రైరాశికము.

---

11 ప్రకరణము

పంచరాశికాదికము.

[illegible]

[illegible]

[illegible]

118 ప్ర. [illegible] (1) [illegible]

(2) [illegible]

(3) [illegible]

(4) [illegible]

(5) [illegible]

[illegible]

[illegible]

న్యాసః ౧ / ౧౦౦ / ౫ | ౧౨ / ౧౬ / .. లబ్ధం కాలాంతరం = ౪౮/౫

అథ కాలజ్ఞానార్థం న్యాసః ౧ / ౧౦౦ / ౫ | .. / ౧౬ / ౪౮/౫ లబ్ధా మాసాః ౧౨

మూలధనార్థం న్యాసః ౧ / ౧౦౦ / ౫ | ౧౨ / .. / ౪౮/౫ లబ్ధం మూలధనమ్ ౧౬

తా॥ నూటికొకటికి 100 నకు నెల 1 టికి రూ 5 లు వడ్డీయగునేని పండ్రెండు 12 నెలకు రూ 16 లకును ఎంతవడ్డీయగుచున్నది ? పైనాత్రైరాశికారము వడ్డీసొమ్ము చెప్పితిరి మూలధనమును వృద్ధియును కాలమును చెప్పుము. అట్లనే మూలధనమును అడిగినను వడ్డీ ఎంతకాలమునకగును ? ఇట్లు అడిగినను వృద్ధి ఎంతమూలధనమునకగును ?

ఇందు 1 నెల ప్రమాణకాలము, రూ 100 లు ప్రమాణధనము. రూ 5 లు ప్రమాణఫలము. నె 12 లు ఇచ్ఛాకాలము. రూ 16 లు ఇచ్ఛాధనము ఇచ్ఛాఫలమెంత ?

పైచెప్పినత్రైరాశికము ప్రమాణరాశులను ఒకవైపునను ఇచ్ఛారాశులను వేరొకవైపునను వ్రాసియు ఫలమును మార్చియు చూపబడుచున్నది.

$$\begin{array}{c|c} 1 & 12 \\ \hline 100 & 16 \\ \hline 5 & .. \end{array} \quad \text{ఫలమును మార్చగా} \quad \begin{array}{c|c} 1 & 12 \\ \hline 100 & 16 \\ \hline .. & 5 \end{array}$$

బహురాశిఘాతమును స్వల్పరాశిఘాతముచే భాగించగా

$$\frac{12\times16\times5}{100\times1}=\frac{12\times16}{10}=\frac{12\times4}{5}=9\tfrac{3}{5}$$ వడ్డీసొమ్ము అగుచున్నది.

ఇట్లు నె 1 టికి రూ 5 లు వృద్ధిరా॥ రూ 16 లకు రూ $9\frac{3}{5}$ లు వృద్ధి ఎంతకాలమునకు ?

$$\begin{array}{c|c} 1 & \\ \hline 100 & 16 \\ \hline 5 & \frac{48}{5} \end{array} \quad \text{ఫలమును మార్చి చేయగా} \quad \begin{array}{c|c} 1 & \\ \hline 100 & 16 \\ \hline \frac{48}{5} & 5 \end{array}$$ పైత్రైరాశికము బహురాశిఘాతమును అల్పరాశిఘాతముచే భాగించగా

$$\frac{1\times100\times\frac{48}{5}}{16\times5}=\frac{1\times20\times48}{16\times5}=1\times4\times3=12$$ కాలము మాసములు.

లేక ఇందు ఫలపరివర్తనముచేసినపిమ్మట ఎదురుగానున్న రాసులలో [illegible] భిన్నసంఖ్యగానున్న దీనిహారమును కుడివైపుసంఖ్యలలో చేర్చి బహురాశిఘాతమును అల్పరాశిఘాతముచే భాగించగా $\frac{1\times100\times48}{16\times5\times5}=1\times4\times3=12$ అగుచున్నది.

ఇట్లు నె 1 టికి 100 కి రూ 5 లు వృద్ధిరా॥ నె 12 లకు రూ $9\frac{3}{5}$ లు వృద్ధి ఎంతమూలధనమునకగును ?

$$\begin{array}{c|c} 1 & 12 \\ \hline 100 & \\ \hline 5 & \frac{48}{5} \end{array} \quad \text{ఫలపరివర్తనము చేయగా} \quad \begin{array}{c|c} 1 & 12 \\ \hline 100 & \\ \hline \frac{48}{5} & 5 \end{array}$$ బహురాశిఘాతమును అల్పరాశిఘాతముచే భాగించగా

$$\frac{1\times100\times\frac{48}{5}}{12\times5}=\frac{1\times20\times48}{12\times5}=1\times4\times4=16$$ మూలధనము.

ఇచటనీవిషయము గమనింపదగియున్నది:— ఒకగీతునకు ఎడమవైపున ప్రమాణరాసులను కుడివైపున ఇచ్ఛారాసులను వ్రాయుటలో ఎడమవైపున వ్రాయబడిన ప్రమాణరాసులకు సజాతీయములగు ఇచ్ఛారాసులు ఎదురుగనుండునట్లు కుడివైపున ఇచ్ఛారాసులను వ్రాయవలయును. అనగా ప్రమాణేచ్ఛాకాలములు ప్రమాణేచ్ఛాధనములు ప్రమాణేచ్ఛాఫలములు ఇట్లు ఆయాసజాతీయరాసులు ఒకదానికొకటి ఎదురుగనుండునట్లు వ్రాయవలయును. ఇట్లేపంచరాశి మొదలగువానియందును సజాతీయరాసుల గమనించి వ్రాయవలయును.

ఉపపత్తి:— పంచరాశికము రెండుత్రైరాశికములచే సిద్ధించుచున్నది. ఇట్లు సప్తరాశ్యాదికము మూడునాలుగు త్రైరాశికములచే సిద్ధించుచున్నది.

ఎట్లనగా:— పైఉదాహరణమునకుసరించి నె 1 టికి రూ 100 టికి వడ్డీ రూ 5 లు రా॥ నెలలు 12 కు రూ 16 లకు ఎంతవడ్డీయగును త్రైరాశికమునందు

[illegible] రూ 100 లకు వృద్ధి రూ 5 లు అయినచో రూ 16 లకు ఎంత? ఈ త్రైరాశి [illegible] $\frac{5 \times 16}{100}$ [illegible]

[illegible] $\frac{5 \times 16}{100}$ వృద్ధి [illegible] 12 [illegible] ఎంత? ఈ త్రైరాశికము చే

$\frac{5 \times 16 \times 12}{1 \times 100}$ [illegible] వృద్ధి [illegible]

[illegible] $\frac{[illegible] \times [illegible] \times [illegible]}{[illegible] \times [illegible]}$ =

[illegible]

[illegible] = [illegible]

[illegible]

[illegible] ఈ త్రైరాశిక [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

౪	౧౬
3	౫
౧౦౦	[illegible]
౧౬ / ౫	

లబ్ధం [illegible] $\frac{4}{5}$

[illegible] రూ 100 లకు వృద్ధి రూ $5\frac{1}{5}$ [illegible] రూ $62\frac{1}{2}$ [illegible] చెప్పుము.

[illegible]

$$\frac{\frac{16}{5} \times 1\frac{1}{3} \times [illegible]}{\frac{1}{3} \times 100} = \frac{16 \times 125 \times 26 \times 3}{5 \times 2 \times 5 \times 4 \times 100}$$

[illegible]

[illegible] పైప్రశ్నమునందు

$$\frac{16\times125\times26\times3}{5\times2\times5\times4\times100}=\frac{8\times25\times26\times3}{1\times1\times5\times4\times100}=\frac{2\times1\times26\times3}{1\times1\times5\times1\times4}=\frac{13\times3}{5}=\frac{39}{5}=7\tfrac{4}{5}$$ [illegible]

[illegible] 150000 [illegible] 20000. [illegible] రూ 7 అ 12 పై $9\frac{3}{5}$ [illegible]

119. ప్ర. [illegible]

(1) [illegible]

(2) [illegible]

(3) [illegible]

(4) [illegible]

(5) [illegible]

(6) [illegible]

[illegible] నె 1 [illegible] రూ 100 [illegible] రూ 5 [illegible] 12 [illegible] రూ 16 [illegible] 12 [illegible] 16 [illegible] రూ 5 [illegible]

	ప్రమాణములు	మధ్యరాశి	గుణకములు
ప్ర రా	నె 1	వృద్ధి రూ 5 లు	ఇచ్ఛా కా నె 12లు
ప్ర ధ	రూ 100 లు		ఇచ్ఛా ధ రూ 16లు

[illegible] $\frac{5\times12\times16}{1\times100}=\frac{12\times16}{20}=\frac{3\times16}{5}=\frac{48}{5}=9\frac{3}{5}$ వృద్ధియగును.

(3) [illegible] నె 1 [illegible] రూ 100 [illegible] రూ 5 [illegible] రూ 16 [illegible] $\frac{48}{5}$ [illegible] ?

[illegible] 1 [illegible] రూ 5 [illegible] 1 [illegible] $\frac{48}{5}$ [illegible] రూ 100 [illegible] 1 [illegible] రూ 16 [illegible] రూ 100 [illegible] రూ 16 [illegible]

$$\therefore\ \frac{1\times100\times\frac{48}{5}}{16\times5}=\frac{100\times48\times1}{16\times5\times5}=\frac{20\times3}{5}=12 \text{ నెలలు.}$$

[illegible]

[illegible]

(1) 15 [illegible] 8 [illegible] 80 [illegible] 10 [illegible] ?

(2) 7 [illegible] 8 [illegible] రూ 90 [illegible] 15 [illegible] 11 [illegible] ?

(3) 30 మనుష్యులుంగలిగియుండుటకు 15 దినములకు బియ్యము 18కుంచములు సరిపడునో 15 మనుష్యులకు 6½ మాసములకు ఎంతబియ్యము కావలయును?

(4) 5 మనుష్యులు చెప్పులు 7 నెలలు ధరింపగా నవి 0 అ 9 నెలలు కావలయునో 9 మనుష్యులకు 8 నెలలు ధరింపగా నెన్ని కావలయును ?

(5) 45 అంగుళముల వెడల్పును 3 గజముల పొడవును గలవస్త్రము లెన్ని కావలయునో 30 అంగుళముల వెడల్పును 7 గజముల పొడవు గలిగిన వస్త్రములెన్ని ఎంతవలయును ?

(6) ప్రాంతమున 2 నిట్టమానుయున్న 3 గజముల పొడవు కలిగి 19 రూపాయలకునో 2½ నిట్టమాలు యున్న 2 గజముల పొడవు గల వస్త్రమును కొనవలెను?

సప్తరాశికోదాహరణమ్

విస్తారే త్రికరాః కరాష్టకమితా దైర్ఘ్యే విచిత్రాశ్చ చే
ద్రూపైరుత్కటపట్టసూత్రపటికా అష్టౌ లభంతే శతం।
దైర్ఘ్యే సార్ధకరత్రయాపరపటీ హస్తార్ధవిస్తారిణీ
తాదృక్కిం లభతే క్రయం క్రయవిధౌ వాణిజ్యకం వేత్సి చేత్॥ ౩౭౦

న్యాసః

౩	౧/౨
౮	౭/౨
౮	౧
౧౦౦	

లబ్ధాని రూపాణి ౦ ద్రమ్మాః ౧౪ పణాః ౯ కాకిణీ ౧ వరాటకాః ౬ వరాటకభాగాః 2/3

తాను వెడల్పు 3 హస్తములు, పొడవు 8 హస్తములు గలిగి, అందమైన పట్టువస్త్రములు 8 టికి వెల 100 నిష్కములగుచున్నవి. ½ హస్తము వెడల్పును 3½ హస్తములు పొడవును గల అట్టి 1 వస్త్రమునకు వెల యెంత యగును ?

ఫలమునకును పోలిక గలవను సారూప్యములైన ద్రమ్మకారములను అపవర్తనముచేసి బహురాశి ఘాతమును స్వల్పరాశి ఘాతముచే భాగింపగా

$$\frac{1\times7\times1\times100}{3\times8\times8\times2\times2}=\frac{7\times25}{3\times8\times8}=\frac{175}{192}$$ నిష్కములు ౦

ద్రమ్మములు $\frac{175\times16}{192}=\frac{175}{12}=14\frac{7}{12}$ అగుచున్నవి.

నవరాశికోదాహరణమ్

పిండే యే విశిఖాంగులాః కిల చతుర్వర్గాంగులా విస్తృతౌ
పట్టా దీర్ఘతయా చతుర్దశకరాస్త్రింశల్లభంతే శతం।
ఏతాదృక్ప్రతిపిండ ఏవ విశిఖా ఏషాం చతుర్విస్తృతాః
పట్టాస్తే వద మే చతుర్దశయుతాశ్చ లభంతే కియత్॥ ౩౭౧

న్యాసః

౧౨	౮
౧౬	౧౨
౧౪	౧౦
౩౦	౧౪
౧౦౦	

లబ్ధం రూప్యం నిష్కాః ౧౬ 2/3

తాను మందము 12 అంగుళములు వెడల్పు 16 అంగుళములు పొడవు 14 హస్తములు గలిగిన పట్టుములు (రత్న కంబళములు వంటివి) 30 టికి వెల 100 నిష్కములు అగుచున్నవి. అట్లే మందము 8 అంగుళములు వెడల్పు 12 అంగుళములు పొడవు 10 హస్తములు గల 14 పట్టములకు వెల యెంత యగును ?

పైపద్ధతి ప్రకారము $$\frac{8\times12\times10\times14\times100}{12\times16\times14\times30}=\frac{1\times1\times1\times1\times100}{1\times2\times1\times3}=$$

$$\frac{100}{6}=16\frac{2}{3},$$

ఏకాదశరాశికోదాహరణమ్।

పట్టా యే ప్రథమోదితప్రమితయో గవ్యూతిమాత్రే స్థితా
స్తేషామానయనాయ చేచ్ఛకటినాం ద్రమ్మాష్టకం భాటకం।
అన్యే యే తదనంతరం నిగదితా మానైశ్చతుర్వర్జితా
స్తేషాం కా భవతి త్రిభాటకమితిర్గవ్యూతిషట్కే వద॥ ౩౭౨

న్యాసః. [illegible]

౧౨	౮
౧౬	౧౨
౧౪	౧౦
౨౦	౧౪
౧	౬
౮	

[illegible]

$$\frac{8\times 12\times 10\times 14\times 6\times 8}{12\times 16\times 14\times 20\times 1}=\frac{1\times 1\times 1\times 1\times 6\times 8}{1\times 2\times 1\times 3\times 1}=\frac{6\times 8}{2\times 3}=8$$

[illegible]

ఇతి పంచరాశికాదికము 11 ప్రకరణము

—...—

12 ప్రకరణము.

భాండప్రతిభాండవ్యవహారము.

(వస్తువుమార్చి వస్తువుపుచ్చుకొనుట)

భాండప్రతిభాండకరణసూత్రం వృత్తార్ధమ్

[illegible]

[illegible]

[illegible]

120. [illegible]

(2) [illegible]

(3) [illegible]

(4) [illegible]

(5) [illegible]

ఉదాహరణమ్

[illegible]

న్యాసః ౧౬ | ౧ ... ౧౦౦ | ౩౦ ... ౧౦

ఇతి భాండప్రతిభాండవ్యవహారః

ఇతి శ్రీ ... లీలావత్యాం ... [illegible]

(1) ఉ॥ [illegible] మామిడిపండ్లు 300 వచ్చుచున్నవి. ఒక పణమునకు దానిమ్మపండ్లు 30 వచ్చుచున్నవి. మామిడిపండ్లకు దానిమ్మపండ్లకు [illegible] 10 మామిడిపండ్లకు ఎన్ని దానిమ్మపండ్లు వచ్చును ?

[illegible] 1 [illegible]. దానిమ్మపండ్లకెల 1 పణము. [illegible] మామిడిపండ్లకెల 16 పణములు, మామిడిపండ్లు 300. [illegible] దానిమ్మపండ్లు 30 [illegible] 1 పణము, [illegible] మామిడిపండ్లు 10 [illegible]

భాజకములు	మధ్యరాశి	గుణకములు
పణములు 16	మామిడిపండ్లు 10	పణములు 1
మామిడిపండ్లు 300		దానిమ్మపండ్లు 30

[illegible] మధ్యరాశిగుణకముల గుణకమును భాజకముల గుణకముచే భాగించగా $\frac{16 \times 10 \times 30}{1 \times 300} = 16$ దానిమ్మ పండ్లు వచ్చును.

(2) ఉదా:— ని॥ 100 లకు రు 2 లు కస్తూరి వచ్చుచున్నది. [illegible] కర్పూరము రు 5 లు ని॥ 15 లకు వచ్చుచున్నది. రు 3 ల కస్తూరికి కర్పూరము ఎన్ని పలములు వచ్చును ?

విపరీతక్రమము	భాజకములు	మధ్యరాశి	గుణకములు
	100	2	15
	3		5

[illegible] $\frac{100 \times 2 \times 5}{15 \times 3} = \frac{200}{9} = = 22\frac{2}{9}$ పలములు.

మూల్యఫలములకు పరివర్తనము చేసి భాజ్యభాజకములను [illegible] వ్రాయగా

భాజ్యములు	భాజకములు.
కర్పూరము రు 5 లకు	ని॥ 15 లు
ని॥ 100 లకు	రు 2 లు కస్తూరి
రు 3 ల కస్తూరికి	కర్పూరమెంత ?

ఇట్లు అగుచున్నది ?

121. ప్ర. [illegible]

[illegible]

[illegible]

$$\frac{30 \times 16 \times 10}{300 \times 1} = 16$$ దానిమ్మపండ్లు అగుచున్నవి.

30 దానిమ్మపండ్లకు	1 పణము వెల
16 పణములకు	300 మామిడిపండ్లు
10 మామిడిపండ్లకు	దానిమ్మపండ్లెన్ని ?

(8) [illegible] ఉదాహరణము.

[illegible] 100 ల [illegible] ?

[illegible]

20 శేర్ల మినుములకు	15 శేర్ల శనగలు
40 శేర్ల శనగలకు	25 శేర్ల గోధుమలు
30 శేర్ల గోధుమలకు	20 శేర్ల బియ్యము.
100 శేర్ల బియ్యమునకు	మినుములెన్ని ?

[illegible]

$$\frac{20 \times 40 \times 30 \times 100}{15 \times 25 \times 20} = 40 \times 2 \times 4 = 320$$ శేర్ల మినుములు.

[illegible]

(1) [illegible]
(2) ,, [illegible]
(3) ,, [illegible]
(4) ,, [illegible]
(5) ,, [illegible]

[illegible]

[illegible]

(2) (4) [illegible]

3 వ పాదభేదమునందు [illegible]

5 వ పాదభేదమునందు [illegible]

[illegible] 10 [illegible] 300 [illegible]

$$\frac{30 \times 10 \times 16}{1 \times 300}$$ [illegible]

[illegible]

ప్రశ్నములు:—

(1) మూడుసంవత్సరములకు 6 ఎద్దులకు ... 5 ఎద్దులకు 11 ... అద్దెకిచ్చుచున్నది. ఒకగొల్లకు రూ 8—3—4 ... లు తెలియునని ఒకగొల్లను ... ఎంతకాలముంచుకొనును ?

(2) [illegible] ... 25 ... 6 ... (200 ...) రూ 42—8—0 లు అగుచున్నవి. ... 100 ... ఎంతకాలమగును ?

ఇది భాండప్రతిభాండవ్యవహారము

12 వ ప్రకరణము.

ఇది శ్రీమత్పిడపర్తి వంశదుగ్ధార్ణవ రాకా సుధాకరుండును శ్రీకౌండిన్య
సగోత్రపవిత్రుండును శేషాచల దైవజ్ఞశిరోమణి పుత్రుండును నగు
పూర్ణాద్యపైవజ్ఞ బుధేంద్రసేవ స్మృతీయ తనూజుండును
తెలుగుభాషాగత జ్యోతిశ్శాస్త్ర కృతపరిశ్రముండును నైన
శ్రీకృష్ణమూర్తిశాస్త్రి నామధేయ సత్ప్రథవిధేయునిచే
ప్రణీతంబైన లీలావతీగణితాంధ్రవ్యాఖ్యానమునందు
పరికర్మములుగల పూర్వార్ధము.

శ్రీరస్తు

లీలావతీ గణితము

ఉత్తరార్ధము.

మిశ్రవ్యవహారము — 13 ప్రకరణము.

122 ప్ర. ఇదివరలో పూర్వార్ధమందు త్రైరాశికము, త్రైరాశికమునకు సంబంధించిన పంచరాశికాదికము, భాండప్రతిభాండవ్యవహారమున్ను చెప్పబడినవి. సంకలనము మొదలు త్రైరాశికమువరకు చెప్పబడిన గణితమంతయు ప్రాయికముగ ... గణితప్రశ్నలందును ... చూచుటచే ... సంక్షిప్త చేయబడెను. ముందు చెప్పబోవు గణితములు ఒక్కొక్క విషయమును ... ఇతరప్రకరణముల సంబంధము విశేషముగ లేదని ... చెప్పబడినది. ... మిశ్రధనమును సంబంధించిన ... మిశ్రవ్యవహారమను ప్రకరణము చెప్పబడుచున్నది.

మిశ్రకవ్యవహారే కరణసూత్రం సార్ధవృత్తం.

(౧) ప్రమాణకాలేనహతం ప్రమాణం విమిశ్రకాలేనహతం ఫలంచ।
స్వయోగభక్తే చ పృథక్స్థితే తే మిశ్రాహతే మూలకలాంతరే స్తః॥

(౨) యత్పంచకద్విక ... సంయుతం ... అంతరం
స్యాత్। తత్॥

టీ॥ ప్రమాణం = ప్రమాణధనము ప్రమాణకాలేన = ప్రమాణకాలముచే హతం (గుణ్యం) = గుణింపబడి ... ప్రమాణఫలము ... విమిశ్రకాలేన = మిశ్రధనసంబంధమగు కాలముచే హతం (గుణ్యం) = గుణింపబడినవి. పృథక్స్థితే తే = వేరుగనుంచబడిన ... మిశ్రాహతే = మిశ్రధనము చేత గుణింపబడినవైన

వృద్ధియోగభక్తేన — ఆగుణనఫలములయోగముచే భాగింపబడినదియైన మూలఘ్న కాలాంతరేణ—మూలధనముచే కలాంతరము (వడ్డీపాటు) వృత్తిః—అగుచున్నవి.

వాక్యా—యేక ఇష్టకల్పితకాలః = ఇష్టకర్మయను గణితపద్ధతి (ఒ వ్రి) వలనను మూలం = మూలధనము మిశ్రితే — మిశ్రధనమునుండి చ్యుతం — తీసి వేయబడినట్లైన కల్పు — ఇదియే కలాంతరం స్యాత్ — వృద్ధిధనమగును.

133 శ్రీ. తా. ప్రమాణధనము ప్రమాణకాలము ప్రమాణఫలము తెలి యును. ఇష్టకాలమున్ను తెలియును. ఇష్టమగు మూలధనమెంతయో దానికి ఇష్టకాలమునకు వృద్ధి (వడ్డీ) ధనమెంతయో యోగము తెలియును. ఇదియే మిశ్రధనము. కావున మిశ్రధనమును సంబంధించినదియగుటచే ఇష్టకాలము మిశ్ర కాలమని చెప్పబడెను. ఈమిశ్రధనమువలన వృద్ధిమూలములను తెలియుట.

(1) ప్రమాణకాలముచే ప్రమాణధనమునుగుణించి (ప్రకా × ప్రధ) ఒకచో వ్రాసికొనుము. మిశ్రకాలముచే ప్రమాణఫలమునుగుణించి మరియొకచో (మికా × ప్రఫ) నుంచుము. పైగుణనఫలములచే వేర్వేర మిశ్రధనమును గుణించి గుణనఫలముల యోగముచే భాగింపవలెను. క్రమముగ లబ్ధములు మూలధనము, వృద్ధియును నగుచున్నవి.

(2) లేక ఇక్కడ ఇష్టధనమునుగల్పించి ఆయిష్టధనమునకు మిశ్రకాలమునందు వృద్ధిధనము ఇష్టధనముతో కలిపి ఆమొత్తము ఇష్టమిశ్ర ధనమని తెలియును. పిమ్మట ఇష్టమిశ్రధనమునకు ఇష్టధనము మూలధనముగా మిశ్రధనమునకు యెంత మూలధనమగును? అని త్రైరాశికముచే మూలధనము తెలిసి మిశ్రధనమువలన నీదిచేయగా మిశ్రధనమునందలి వృద్ధి యగును. ఇట్లే త్రైరాశిక ముచే వృద్ధియు తెలియును.

ఉద్దేశకః

పంచకేన శతేనాబ్దే మూలం స్వం సకలాంతరం
సహస్రం చేత్పృథక్తత్ర వద మూలకలాంతరే ॥౧౩॥

న్యాసః

౧	౧౨
౧౦౦	౧౦౦౦
౫	

లబ్ధక్రమేణమూల కలాంతరే ౬౨౫। ౩౭౫

అథవా ఇష్టకర్మణా కల్పితమిష్టం రూపం ౧ ఉద్దేశకాలాపవది ష్టరాశితిత్ర్యాదికరణేనదయాజన్యస్వత్ప్రేకలాంతరం $\frac{3}{5}$ ఏతద్యుతేనరూపేణ $\frac{8}{5}$ నృష్టేః ౧౦౦౦ రూపగుణోర్ధక్తైలబ్ధం మూలధనం ౬౨౫ ఏతన్మిశ్రాత్ ౧౦౦౦ చ్యుతం కలాంతరం ౩౭౫

ఉ॥ ఉదా॥ ఒకనెలకు రూ 100 లకు రూ 5-0-0 లు వడ్డీ చొప్పున సంవత్సరమునకు అనగా 12 మాసములకు అసలువడ్డీలమొత్తము రూ 1000 లు అయినయెడల అసలెంత? వడ్డియెంత? ఇందు ప్రకా = 1 నె॥, ప్రధ = 100, ప్రఫ = 5 మిశ్రకా = 12 నె, మిధ = 1000

మొత్తముపాధానముగ :— (1) ప్రకారముచే.

(1) ప్రకా × ప్రధ = 1 × 100 = 100 (2) మికా × ప్రఫ = 12 × 5 = 60

(3) వీటియోగము (ప్రకా × ప్రధ) + (మికా × ప్రఫ) = 100 + 60

పై (1) (2) గుణనఫలములను మిశ్రధనము రూ 1000 లచే వేర్వేర గుణించి యోగము (3) చే భాగింప మూలధనము వృద్ధియు వచ్చును. కావున

$$\text{అసలు} = \frac{(\text{ప్రకా} \times \text{ప్రధ}) \times \text{మిధ}}{(\text{ప్రకా} \times \text{ప్రధ}) + (\text{మికా} \times \text{ప్రఫ})} = \frac{100 \times 1000}{160} = \frac{10000}{16} = 625$$

$$\text{వడ్డీ} = \frac{\text{ప్రఫ} \times \text{మికా} \times \text{మిధ}}{(\text{ప్రకా} \times \text{ప్రధ}) + (\text{మికా} \times \text{ప్రఫ})} = \frac{60 \times 1000}{160} = \frac{6000}{16} = 375$$

(2) ప్రకారము, ఇష్టధన = 1 ఇందులకు 12 మాసములకు వడ్డీ మూడు రాశికముచే $\frac{12 \times 5 \times 1}{1 \times 100} = \frac{6}{10} = \frac{3}{5}$ దీనిని ఇష్టధనములోకలుప $\frac{1}{1} + \frac{3}{5} = \frac{8}{5}$

పిమ్మట (101 వ్రి సూ) ఇష్టాంశము 1 చే వృష్టమగు మిశ్రధనము 1000 ను గుణించి ఈయిష్టమిశ్రధనము $\frac{8}{5}$ చే భాగించ 625 మూలధనము, దీనిని మిశ్రధనము వలన తీసివేయగా 375 వృద్ధిధనము

ఉపపత్తి :— (1) ప్రకారము త్రైరాశికములచే సాధ్యమగుచున్నది ఎట్లనగా నె 1 కికి (రూ 100 లకు) వడ్డీ రూ 5 లు, నె 12 లకు ఎంత

$\frac{5\times 12}{1}$ అని రూ 100 లకు 12 నెలలకు వడ్డీయగుచున్నది. దీనిని అసలు 100 రూపాయలతో కలుపగా 160 మిశ్రధనము. ఇందు అసలు రూ 100 లు అయినచో మిశ్రధనము రూ 1000 లలో అసలెంత? $\frac{100\times 1000}{160}$ = 625 మూలధనము.

ఇట్లు రూ 160 లలో వడ్డీ రూ 60 లు అయినచో రూ 1000 లలో వడ్డీ యెంత? $\frac{60\times 1000}{160}$ = 375 దీనినే అవ్యక్తవిధానముచే చూపగా :—

$\frac{\text{ప్రఫ}\times\text{ఇకా}}{\text{ప్రకా}}$. మిశ్రధనమందు ప్రమాణధనమునకగు ఫలము. దీనిని "ప్రధన" [illegible]

కలుపగా $\frac{\text{ప్రఫ}\times\text{ఇకా}}{\text{ప్రకా}}+\frac{\text{ప్రధ}}{1}=\frac{\text{ప్రఫ}\times\text{ఇకా}}{\text{ప్రకా}}+\frac{\text{ప్రధ}\times\text{ప్రకా}}{\text{ప్రకా}}$ ఈయోగము

మిశ్రమందలి ప్రమాణధనమునకగు మిశ్రధనము = ప్రమిధ.

అనుపాతము ప్రమిధ : ప్రధ :: మిధ : మిశ్రధనమందలి మూలధనము.

ఇందు ప్రమిధ = $\frac{\text{ప్రధ}\times\text{ప్రకా}}{\text{ప్రకా}}$

ఇట్లు ప్రమిధ : $\frac{\text{ప్రఫ}\times\text{ఇకా}}{\text{ప్రకా}}$ :: మిధ : మిశ్రధనమందలి వడ్డీ.

$$\therefore \text{మిధ}\times\frac{\text{ప్రధ}\times\text{ప్రకా}}{\text{ప్రకా}}\times\frac{\text{ప్రకా}}{(\text{ప్రఫ}\times\text{ఇకా})+(\text{ప్రధ}\times\text{ప్రకా})}=$$

$$\frac{\text{మిధ}\times(\text{ప్రధ}\times\text{ప్రకా})}{(\text{ప్రఫ}\times\text{ఇకా})+(\text{ప్రధ}\times\text{ప్రకా})}=\text{మూలధన}$$

$$\text{ఇట్లు మిధ}\times\frac{\text{ప్రఫ}\times\text{ఇకా}}{\text{ప్రకా}}\times\frac{\text{ప్రకా}}{(\text{ప్రఫ}\times\text{ఇకా})+(\text{ప్రధ}\times\text{ప్రకా})}=$$

$$\frac{\text{మిధ}\times\text{ప్రఫ}\times\text{ఇకా}}{(\text{ప్రఫ}\times\text{ఇకా})+(\text{ప్రధ}\times\text{ప్రకా})}=\text{వృద్ధి}.$$

ఇట్లు పైసూత్రము [illegible] యగుచున్నది.

రెండవప్రకారము ఇష్టకర్మ (101 ప్ర) యొక్క ఉపపత్తి చేతనే స్పష్టమగుచున్నది.

ప్రశ్నములు.

(1) [illegible] 1% రూ 100 లకు వడ్డీ రూ 1-4-0 లు [illegible] 7½ మాసములకు రూ 78-0-0 లకు అసలెంత ? వడ్డీ యెంత ?

(2) [illegible] రూ 100 లకు రూ 10-0-0 లు వడ్డీ [illegible] సం 2 మా 3 రో 18 లకు రూ 207 లలో అసలెంత ? వడ్డీయెంత?

మిశ్రాంతర్గతకరణసూత్రం వృత్తం.

అథ ప్రమాణైర్గుణితాః స్వకాలా వ్యతీతకాలఘ్నఫలోద్ధృతాస్తే।
స్వయోగభక్తాశ్చ విమిశ్రనిఘ్నాః ప్రయుక్తఖండాని పృథగ్భవన్తి॥ [illegible]

టీ॥ [illegible]

194 ప్ర. (1) వడ్డీవ్యాపారము చేయు వర్తకుడు [illegible]

(2) [illegible]

(3) [illegible]

ఉదాహరణ.

యత్పంచకద్వికచతుష్కశతేన దత్తం ఖండైస్త్రిభిర్గణక నిష్కశతం మయాఽసీత్। మాసేషు సప్తదశపంచసు తుల్యమాప్తం ఖండత్రయేఽపి హి ఫలం వద ఖండసంఖ్యామ్॥ ౯౪.

న్యాసః	౧	౭	౧	౧౦	౧	౫
	౧౦౦		౧౦౦		౧౦౦	
	౫		౩		౪	

మిశ్రధనం చాత్ర ప్రయోగః $\frac{౨౩౫}{౨౧}$ లబ్ధాని యథాక్రమం ఖండాని

౨౪, ౨౮, ౪౨ పంచరాశికవిధినా లబ్ధం సమకాలాంతరం $\frac{౪౨}{౫}$

ఒకనికి 94 రూపాయలుండెను. అతడు నెల 1 టికి రూ 100 లకు వడ్డీ రూ 5 లు చొ॥ 7 నెలలకు కొంతధనమును ఇచ్చెను. నెల 1 కి రూ 100 లకు వడ్డీ రూ 3 లు చొ॥ కొంతధనమును 10 నెలలకు ఇచ్చెను. మిగిలిన ధనమును నెల 1 టికి రూ 100 లకు వడ్డీ రూ 4 లు చొ॥ 5 నెలలకు ఇచ్చెను. ఆయాకాలములకు ఆయావడ్డీప్రకారము ఇచ్చిన మూడుభాగములకు ధనఖండములకును సమానముగా వడ్డీవచ్చెను. ఆయాఖండపరిమాణములను చెప్పుము. (మూలమునందు నిష్కములనగా ప్రస్తుతవ్యవహారమునుబట్టి రూపాయలని వ్రాయబడెను.)

ఇందు ప్రకా=1 నెల, ప్రధ=100 రూ, ప్రధనపరిమాణఫలము = ప్రఫ=5, ప్రథమవ్యతీతకాలము (ఇవ్వబడినకాలము)=ప్రవ్యకా=7, ద్వితీయప్రధ=ద్విప్రఫ=3, ద్వివ్యకా=10, తృప్రధ=4, తృవ్యకా=5.

$$(1)\ \frac{\text{ప్రధ} \times \text{ప్రకా}}{\text{ప్రవ్యకా} \times \text{ప్రప్రఫ}} = \frac{100 \times 1}{7 \times 5} = \frac{100}{35} = \frac{20}{7}$$

$$(2)\ \frac{\text{ప్రధ} \times \text{ప్రకా}}{\text{ద్వివ్యకా} \times \text{ద్విప్రఫ}} = \frac{100 \times 1}{10 \times 3} = \frac{100}{30} = \frac{10}{3}$$

$$(3)\ \frac{\text{ప్రధ} \times \text{ప్రకా}}{\text{తృవ్యకా} \times \text{తృప్రఫ}} = \frac{100 \times 1}{5 \times 4} = \frac{100}{20} = 5$$

వీటియోగము

$$\frac{20}{7} + \frac{10}{3} + \frac{5}{1} = \frac{235}{21}$$

త్రైరాశికముచే వచ్చిన లబ్ధములను వేర్వేర మిశ్రధనముచే గుణించి వాటి యోగము $\frac{235}{21}$ చే భాగించిన ధనఖండములగును. కావున మిశ్రధనము 94 అగుటచే

$$\frac{20}{7} \times \frac{94}{1} \times \frac{21}{235} = \frac{20 \times 94 \times 3}{235} = \frac{5640}{235} = 24 \text{ ప్రథమధనఖండము.}$$

$$\frac{10}{3} \times \frac{94}{1} \times \frac{21}{235} = \frac{10 \times 94 \times 7}{235} = \frac{6580}{235} = 28 \text{ ద్వితీయ ధనఖండము}$$

$$\frac{5 \times 94 \times 21}{235} = \frac{94 \times 21}{47} = 2 \times 21 = 42 \text{ తృతీయధనఖండము}$$

ఈ మూడుధనఖండములకును వేర్వేరుగ ప్రశ్నప్రకారము వృద్ధినిసాధించిన 8⅖ సమముగనే వచ్చుచున్నది.

ఉపపత్తి:— ఈప్రశ్నయందు అన్ని ఖండములకును వృద్ధిసమానమగుటచే ప్రశ్నప్రకారము ప్రమాణధనమునకు వృద్ధినిసాధించి దానిచే రూపాయ (1 రూ) వృద్ధియందు వచ్చుధనఖండముల గమించి వాటియోగముచే ఆయాధనఖండములను వచ్చిన మిశ్రధనముచే విభజించు ధనఖండములగును అను త్రైరాశికముచేయగా అభీష్టధనఖండములగును. కావున,

$$(1)\ \frac{\text{ప్రఫ} \times \text{వ్యకా}}{\text{ప్రకా}} = \text{వ్యఫం}$$

అట్లే పదము తెలియుటకు [illegible]

$$\because \text{సధ} \times (\text{గు} - 1) = \text{ఆ}(\text{గు}^{\text{ప}} - 1) \therefore \frac{\text{సధ} \times (\text{గు} - 1)}{\text{ఆ}} + 1 = \text{గు}^{\text{ప}}$$

అట్లు వచ్చిన సంఖ్యను గుణకముచే ఎన్నిమార్లు భాగించినచో [illegible] 1 లబ్ధమగునో ఆ సంఖ్య పదము [illegible]

148. ప్ర. [illegible] శ్రేఢీవ్యవహార సంబంధముగ కొన్ని ప్రశ్నలు చూపబడినవి. అందు కొన్ని చూపబడుచున్నవి.

(1) [illegible] 8 మైళ్ళు నడచును. [illegible] 32 మైళ్ళు నడచును. [illegible] 12 దినములకు [illegible] ఎన్ని దినములలో కలియును?

ఇచట [illegible] దినమునకు 32 − 8 = 24 మైళ్ళు ఎక్కువ నడచును. కాని [illegible] 8 × 12 = 96 మైళ్ళు [illegible]

[illegible] దినమునకు 24 మైళ్ళు ఎక్కువ నడచునచో 96 మైళ్ళు ఎన్ని దినములకు ఎక్కువ [illegible]? 96 ÷ 24 = 4 దినములకు, [illegible]

[2] [illegible] 5 [illegible] 7 [illegible] 7 [illegible] 9 [illegible] 9 [illegible] 11 [illegible] 13 [illegible]?

[illegible]

[3] [illegible] 8 మైళ్ళు [illegible] 8 మైళ్ళు [illegible] 31 మైళ్ళు [illegible]? [illegible] (140 ప్ర. చూ)

$$\text{సధ} = \left\{ (\text{ప} - 1) \times \frac{\text{చ}}{2} + \text{ఆ} \right\} \times \text{ప} = \text{ప} \times \text{మధ్యగతి}$$

$$\therefore (\text{ప} - 1) \times \frac{\text{చ}}{2} + \text{ఆ} = \text{మధ్యగతి}$$

$$\therefore \text{ప} - 1 = (\text{మధ్యగతి} - \text{ఆ}) \div \frac{\text{చ}}{2}$$

$$\therefore \text{ప} = (\text{మధ్యగతి} - \text{ఆ}) \div \frac{\text{చ}}{2} + 1$$ అగుచున్నది.

[illegible]

[illegible]

[illegible]

మొదటివరుస గోళములు = యా = యా 1

2 వ వరుస గో = (యా + 1) 2 = యా 2 + (2 × 1)

3 వ వరుస గో = (యా + 2) 3 = యా 3 + (3 × 2)

— — — — — — — —

ఇట్లు కడపటివరుస గో = {యా + (న − 1)} న = యా న + {(న − 1) న}

∴ గోళరాశి = యా + యా 2 + యా 3 .... + యా న

+ (2 × 1) + (3 × 2) + (4 × 3) ... (న − 1) న

ఇందు యా (1 + 2 + 3 ... న) = యా × $\frac{(న+1)న}{2}$ (128 ప్ర. చూ)

ఇచట మనకు ఇట్లు న (న − 1) = న^2 − న కావున

(2 × 1) + (3 × 2) + (4 × 3) ...... + న (న − 1)

= (2^2 − 2) + (3^2 − 3) + (4^2 − 4) ...... + (న^2 − న)

= (1^2 + 2^2 + 3^2 + 4^2 ...... + న^2) − (1 + 2 + 3 + 4 ...... న)

= (137 ప్ర. 138 ప్ర. చే) $\left\{\frac{2న+1}{3} \times \frac{(న+1)న}{2}\right\} - \left\{\frac{(న+1)న}{2}\right\}$

∴ గోళరాశి = యా × $\frac{(న+1)న}{2} + \left\{\frac{2న+1}{3} \times \frac{(న+1)న}{2}\right\} - \left\{\frac{(న+1)న}{2}\right\}$

= $\frac{(న+1)న}{2} \times \left\{యా + \frac{2న+1}{3}\right\} - \left\{\frac{(న+1)న}{2}\right\}$

= $\frac{(న+1)న}{2} \times \left\{\frac{యా 3 \times 2న + 1}{3} - 1\right\}$

= $\frac{(న+1)న}{2} \times \left(\frac{యా 3 + 2 న - 2}{3}\right)$

= మ.న × $\frac{2(యా + న - 1) + యా}{3}$ = గోళరాశి

దీనింబట్టి అయుతక్షేత్రమందలి గోళరాశియొక్క శిఖరగోళసంఖ్యతోడను వరుససంఖ్యనుకలిపి అందు 1 తీసి ద్విగుణీకరించి 2 చే గుణించి అందు శిఖరగోళసంఖ్యనుకలిపి 3 చే భాగించి వరుసంఖ్యచేత సంకలితమును చేసిన గోళరాశియగునని తెలియుచున్నది.

ఉదా: శిఖరరాశి 6 వరుసలు 5 గోళరాశియెంత?

సూత్రముచే $\frac{2(6+5-1)+6}{3} \times \frac{(5+1)5}{2}$ = గోళరాశి

= $\frac{2 \times 10 + 6}{3} \times \frac{6 \times 5}{2} = \frac{26 \times 6 \times 5}{3 \times 2}$ = 26 × 5 = 130 గోళరాశి

ఇందు మొదటివరుస 6, రెండవవరుస 14, మూడవవరుస 24, నాల్గవవరుస 36, ఐదవవరుస 50, మొత్తము 130 అగుచున్నది.

శ్రేఢీవ్యవహారము 14 వ ప్రకరణము

సమాప్తము.

---

15 వ ప్రకరణము.

క్షేత్రవ్యవహారము.

149. ప్ర. క్షేత్రవ్యవహారమునందుపయోగించు కొన్ని ముఖ్యములగు రేఖాగణితపరిభాషలు ఈదిగువ వ్రాయబడుచున్నవి.


వ (1) పొడవువెడల్పు లావువున్ను లేనిదియు నిర్ణయించుటకు అర్హమైనదిగా నున్నదియు నగు పదార్థము బిందువు అనిచెప్పబడును. . ఇదిబిందువు.

వ (2) పొడవుమాత్రముగలిగి వెడల్పులేనిది రేఖ యనబడును. —— ఇది రేఖ. రేఖయొక్క కొనలు బిందువులు (అంత్యబిందువులు) అనబడును. కావున రేఖయొక్క కొనలు బిందువులు. ఈరేఖ సరళరేఖ యనియును వక్రరేఖయనియును రెండు విధములు.

(3) పొడవువెడల్పు మాత్రమున్నగల భూతలము (తలము, ప్రతలము) అని చెప్పబడును. ప్రతలముయొక్క ప్రాంతములు రేఖారూపములై యుండును.

(4) అట్లు సరళములుగాని వక్రములుగానియైన రేఖారూపములగు ప్రాంతభాగములు (అవధులు లేక హద్దులు) గల భూతలము క్షేత్రమని చెప్పబడును.

(5) ఏ క్షేత్రముయందు మధ్యమందలి బిందువునకు సమదూరమందుండు రేఖ చుట్టును ఆవరించియున్నదో ఆక్షేత్రము వృత్తక్షేత్రము. అందలి బిందువునకు కేంద్రమని పేరు. ఆకేంద్రమునకు సమదూరమున నావరించియున్న రేఖ పరిధి.




అపరిధియందలి యొకబిందువునుండి బయలుదేరి కేంద్రముమీదుగా వెళ్లి పరిధితో కలసిన సరలరేఖ ఆవృత్తమునకు వ్యాసమని చెప్పబడును. ఆవ్యాస రేఖయందు కేంద్రమునుండి పరిధియందలి యొకా నొకబిందువునకుపోవు ఖండము ఆ వ్యాస రేఖయొక్క సగభాగము వ్యాసార్ధమనియు త్రిజ్యయనియు చెప్పబడును. ఏవ్యాసమైనను ఆవృత్తక్షేత్రమును రెండు సమభాగములుగ విభజించును. పైచూపబడిన వృత్తక్షేత్రచిత్రమునందు తూర్పుపడమర దిక్కులగ పోవు నొకవ్యాసరేఖయు దక్షిణోత్తరములగ పోవు వ్యాసరేఖయు రెండు చూపబడియున్నవి. ఆరెండిటియొక్కయు సంయోగబిందువు కేంద్రము. కావున నొకవృత్తక్షేత్రమునకు వ్యాసరేఖలెన్నియైన కేంద్రమునందు సమానములుగ నున్నవి. మరియు వృత్తక్షేత్రమునందు చక్రాకారముగ నుండు రేఖయే పరిధియని చెప్పబడును. ఆపరిధిరేఖ కేంద్రమునుండి ఎటుచూచినను సమానదూరమున నున్నది. ఆవ్యాసరేఖచే వృత్తక్షేత్రము ఇరుపైపులయందును రెండుఖండములుగ విభజింపబడుచున్నది. అట్టి వృత్తక్షేత్రఖండములను అర్ధవృత్త మని చెప్పబడును. ప్రతివృత్తక్షేత్రమునకు పరిధి 360 సమభాగములుగ విభజింపబడినదైన ఆభాగములు భాగలని చెప్పబడుచున్నవి. ఆభాగలు అర్ధవృత్తమునందు 180 భాగలును వృత్తచతుర్థాంశమునందు 90 భాగలును పట్టియుండును.

(6) ఒకస్థానమునుండు రెండురేఖలు కలయుటచే నడుమ నున్న మొనసందే ప్రదేశము కోణమని చెప్పబడును. 'ప' అనుస్థానము నుండి బయలువెడలిన 'ప' రేఖయును 'గ' స్థానమునుండి బయలువెడలిన 'గ' రేఖయును క బిందువునందు కలియుట చే నేర్పడిన సన్నమగు మొనయగు సందును ప్రదేశము కోణమని చెప్పబడును. ఈకోణమును పకగ కోణమనియును గకప కోణమనియును వ్యవహరించు



చున్నారు. ఇందు ప రేఖయును గ రేఖయును గకప కోణమునకు భుజాద్వయము లగుటచే గకప కోణభుజాద్వయరేఖలని చెప్పబడును. ఈ గకప కోణమును క కోణమని యును వ్యవహరింపవచ్చును.


(7) ఒకసరళరేఖయందు మరియొకసరళరేఖయొక్క కొన తాకినచో ఆయాధార రేఖయొక్క యొకపైపునను గల కోణములు రెండును పరస్పరము సమానములగుచో ఆకోణములు సమకోణములని చెప్పబడును. అట్టి సరళరేఖలయందు ఏరేఖయొక్క పతనముచే కోణములేర్పడెనో ఆపతితరేఖ ప్రతిపాతరేఖ యందు లంబమని చెప్పబడును. ఇందు కగ సరళరేఖ యందు అఇ రేఖ ఇ బిందుప్రదేశమున కలియుచున్నది. అట్లు కలియుటచేనైన అఇక కోణమును అఇగ కోణ మును పరస్పరము సమములగుటచే అఇ రేఖ కగ రేఖ యందు లంబరేఖ యగుచున్నది. కావున నీ అఇక, అఇగ కోణములు సమకోణములని చెప్పబడును. ఆయు




కగ రేఖ యందు ఇ బిందువునందు చఇ రేఖయొక్క కలయికచే, చఇక కోణ మును చఇగ కోణమును కలుగుచున్నవి. ఇవిరెండును పరస్పరము సమములు గాక, ఒకటి పెద్దదియు నొకటి చిన్నదియు నగుటచే నివి సమకోణములు కానేరవు. చఇ రేఖయు లంబరేఖ కానేరదు. ఇందు చఇక కోణము సమ కోణముకంటె పెద్దదియగుటచే అధికకోణమని చెప్పబడును. చఇగ కోణము సమకోణముకంటె చిన్నదియగుటచే అల్పకోణమని చెప్పబడును. అట్లు అఇచ కోణమును అల్పకోణమనియే చెప్పబడును.

ఏలినను ఇట్లు గ్రహింపవచ్చును.

ఇదివరలో చూపిన వృత్తక్షేత్రము (పై ప్ర. చూ) నందు పూర్వాపర వ్యాసమునందు దక్షిణోత్తరవ్యాసరేఖయొక్క కలియుటచే కేంద్రమునందు ౪ కోణము లేర్పడుచున్నవి. అందొకపైపునందలి రెండుకోణములు పర స్పరము సమములగుచున్నవి. అట్లు సమములగుటచేతనే పూర్వాపరవ్యాసమునకు దక్షిణోత్తరవ్యాసము లంబరూపమగుచున్నది. దీనిబట్టి కోణబిందువునందు కర్కటయంత్రము (కంపాసు) యొక్క ఒకముల్లునునిచి ఇష్టవ్యాసార్ధముచే రెండవ ముల్లును త్రిప్పుటచేనైన వృత్తముయొక్క పరిధి చతుర్థాంశము (90భాగల





(13) నాలుగుభుజములును సమానములై సమకోణములుగల చతురస్రమును వర్గక్షేత్రము.

(14) కోణములు సమకోణములై అభిముఖభుజములు పరస్పర తుల్యములుగా నుండు చతురస్రమును ఆయతము. ఈచతురస్రములందు క్రింది భుజమునకు ఆధారమనియు, భూమియనియు చెప్పబడును. పైభుజము ముఖమనియు, ప్రక్కనున్న భుజములు భుజములనియు చెప్పబడును. అన్నిచతురస్రములందును ఒకకోణమునుండి దాని కభిముఖకోణమునకు గీయబడిన సరళరేఖ కర్ణమని చెప్పబడును.

(15) నాల్గుభుజములును సమములై అభిముఖకోణములు మాత్రమే తుల్యములగు చతురస్రమును సమచతుర్భుజము.

(16) ఏచతురస్రముయొక్క కోణములు నాల్గును ఒకక్షేత్రమువలన కల్పింపబడిన కేంద్రమునుండి చేయబడిన వృత్తపరిధిని స్పృశించునో ఆచతురస్రమును వృత్తాంతర్గతచతురస్రము. కొన్నిచతుర్భుజములు ఆయా ప్రదేశములందు అవసరమునుబట్టి వివరింపబడును.

అథ క్షేత్రవ్యవహారః

తత్ర భుజకోటిస్వరూపం

ఇష్టో బాహు ర్యస్స్యాత్తత్స్పర్ధిన్యాం దిశీతరో బాహుః।
త్ర్యస్రే చతురస్రే వా సా కోటిః కీర్తితా తజ్జ్ఞైః॥ ౬౫॥

టీ॥ యః = ఏ, ఇష్టః = ఇష్టమైనది, బాహుః = భుజము, స్యాత్ = అగునో, తత్స్పర్ధిన్యాం = ఆభుజమునకెదురుగ (ప్రతికూలముగ)నున్న, దిశి = దిక్కునందు, ఇతరః = రెండవదియగు, బాహుః = భుజము (ఉండునో) సా = ఆరెండవభుజ, తజ్జ్ఞైః = క్షేత్రగణితజ్ఞులచే, త్ర్యస్రే = త్రిభుజక్షేత్రమందుగాని, చతురస్రే వా = చతుర్భుజక్షేత్రమందుగాని, కోటిః = కోటియని, కీర్తితా = చెప్పబడినది.

తా॥ త్రిభుజమునందు సమకోణమును సంబంధించిన భుజములలో నేదో నొకటి భుజమగునో దానియొక్క లంబముగానున్న రెండవభుజమును కోటియని చెప్పబడును. (148 ప్రశ్న. 10 పం. చూ).

అథ భుజకోటికర్ణానామన్యతమేనాజ్ఞాతే తదితరజ్ఞానాయ కరణ సూత్రం వృత్తం.

తత్కృత్యోర్యోగపదం కర్ణో దోఃకర్ణవర్గయోర్వివరాత్।
మూలం కోటిః కోటిశ్రుతికృత్యో రంతరాత్పదం బాహుః॥ ౬౬॥

టీ॥ తత్కృత్యోః = ఆభుజకోటివర్గములయొక్క, యోగపదం = యోగముయొక్క మూలము, కర్ణః = కర్ణము. దోఃకర్ణవర్గయోః = భుజకర్ణములయొక్క, కర్ణమునొయొక్కయు, వర్గములయొక్క, వివరాత్ = అంతరమువలన, మూలం = మూలము, కోటిః = కోటియగును. కోటిశ్రుతికృత్యోః = కోటియొక్కయు కర్ణముయొక్కయు, వర్గములయొక్క, అంతరాత్ = అంతరమువలన పదం = మూలము. బాహుః = భుజము అగును.

150. ప్ర. తా॥ జాత్యత్రిభుజమునందు భుజవర్గ కోటివర్గముల కూడిక వర్గమూలమును గనుగొనినచో నాదియగు కర్ణమగును. కర్ణవర్గమువలన భుజవర్గమును వ్యవకలించగ శేషమునకైన వర్గమూలము కోటియగును. కర్ణవర్గమువలన కోటివర్గమును వ్యవకలించగ శేషమునకైన వర్గమూలము భుజమగును.

అత్రోద్దేశకః.

కోటి శ్చతుష్టయం యత్ర దోస్త్రయం తత్ర కా శ్రుతిః।
కోటిం దోఃకర్ణతః కోటిశ్రుతిభ్యాం చ భుజం వద॥ ౬౭॥

తా॥ కోటి ౪, భుజ ౩, అటుల కర్ణమెంతయుండును? భుజకర్ణములవలన కోటిని చెప్పుము. కోటికర్ణములవలన భుజమును చెప్పుము.


న్యాసః. కోటిః ౪ భుజః ౩ భుజవర్గః ౯ కోటివర్గః ౧౬ ఏతయోర్యోగాత్ ౨౫ మూలం ౫ కర్ణో జాతః

అథ కర్ణభుజాభ్యాం కోట్యానయనం

న్యాసః. కర్ణః ౫ భుజః ౩ అనయోర్వర్గాంతరం ౧౬ ఏతన్మూలం ౪ కోటిః

అథ కోటికర్ణాభ్యాం భుజానయనం

న్యాసః. కర్ణః ౫ కోటిః ౪ అనయోర్వర్గాంతరం ౯ ఏత న్మూలం ౩ భుజః.



ఈక్షేత్రమునందు అక = కోటి = 4, కగ = భుజ = 3 అగ = కర్ణము = 5 ఇట్లు భుజకోటికర్ణములు గలవు. ఇందు కర్ణము తెలియవలెనన్న భుజకోటులచే కర్ణము తెలియగవచ్చును ఎట్లనగా:—

పైపద్ధతిచే భు^{2} + కో^{2} = క^2

∴ అక^2 + కగ^2 = అగ^2 = $4^2 + 3^2 = 5^2$

కావున కోటి 4 వర్గము 16. భుజ 3 వర్గము 9. రెండిటియొక్క యోగము 16 + 9 = 25 కర్ణవర్గము. కావున 25 యొక్క వర్గమూలము 5 కర్ణ మగుచున్నది.

పైక్షేత్రమునందే భుజయును కర్ణమున్ను తెలిసి కోటి తెలియవలెనన్న క^2 — భు^{2} = కో^{2} అగుచున్నది. అనగా అగ^2 — కగ^2 = అక^2 కావున $5^2 - 3^2 = 4^2 = 25 - 9 = 16$ దీనియొక్క మూలము 4 కోటియగుచున్నది.

అట్లు కోటికర్ణములు తెలిసి భుజ తెలియవలెనన్న

క^2 — కో^{2} = భు^{2} ∴ అగ^2 — అక^2 = కగ^2 ∴ $5^2 - 4^2 = 3^2 = 25 - 16 = 9$


∴ 9 యొక్క వర్గమూలము 3 భుజ యగుచున్నది.

వివరము:— [illegible]

[illegible]

పైపద్ధతియొక్క ఉపపత్తి :—

[illegible]



[illegible]

అగ కర్ణము అగునో, కగ భుజ, కగ కర్ణముగునో గల భుజ.

కావున, $\frac{కగ \times కగ}{అగ}$ = గల అగుచున్నది.

ఇట్లు అగ కర్ణముగునో, అక కోటి, అగ కోటియగునో అల కోటి.

కావున, $\frac{అక \times అక}{అగ}$ = అల అగుచున్నది.

అపుడు అగ = అల + గల ∴ $\frac{కగ \times కగ}{అగ} + \frac{అక \times అక}{అగ}$ = అగ

సమచ్ఛేదములుగ చేసి శేషములను విడువగా

$$\frac{(కగ \times కగ) + (అక \times అక)}{అగ} = \frac{అగ \times అగ}{అగ}$$


$\therefore$ $కగ^2 + అక^2 = అగ^2$ అనగా $భు^2 + కో^2 = క^2$ అగుచున్నది.

$\therefore \sqrt{కగ^2 + అక^2} = \sqrt{భు^2 + కో^2} = \sqrt{కర్ణ^2} = \sqrt{అగ^2} = కర్ణ$

$\because భు^2 + కో^2 = క^2 \therefore భు^2 = క^2 - కో^2$ ఇట్లు $కో^2 = క^2 - భు^2$

క్షేత్రగణిత పద్ధతిననుసరించియు ఋజువగుచున్నది.

ఉపపత్తి : వర్గము సమచతురశ్రమును ఆకారముగాకలదని చూపింపబడును. అనగా పొడవును వెడల్పును సమానముగాగల చతురశ్రపువర్గ



ఫలము (13 పే. 149 ప్ర. చూ) ఇచట చిత్రమునందు వర్గ క్షేత్రము చూపబడినది. ఇది 5 అంగుళముల పొడవును 5 అంగుళముల వెడల్పునుగల చతురశ్ర మగును. ఇందు 25 గళ్ళు అగుపడుచున్నవి. ఒక్కొక్కగది ఒక అంగుళము పొడవును అంతేవెడల్పును కలిగియున్నవి. ఇదియే చతురశ్రపు అంగుళమని చెప్పబడును. మొత్తము చతురశ్రమునందు 25 చతురశ్రపు అంగుళము లున్నవని తెలియుచున్నది. ఇందు ఒక మూలనుండి నిలువుగను అడ్డముగను 3 చొప్పున అంగుళములను తీసుకొని ఒక్కొక్కగదిగా నుంచుము. అన్నిటినుండి నిలువుగను అడ్డముగను చేయబడిన గీతలు కలిగియుండు చతురశ్రమునకు సరిపోవును. మిగిలినది మధ్యనుండెడి చతురశ్రమునందు వీనియొక్క వర్గము 9 చతురశ్రపు అంగుళము లుండును. ఇట్లు నాలుగు అంగుళములవరకును గుర్తించినచో 16 చతురశ్రపు అంగుళము లుండును. 16 చతురశ్రపు అంగుళములయొక్క యు 9 చతురశ్రపు అంగుళములయొక్కయు యోగము 25 చతురశ్రపు అంగుళములగుట ఇందు స్పష్టముగ గానవచ్చును. ఇట్లు 5 అంగుళములు వెడల్పు 5 అంగుళముల పొడవునుగల చతురశ్రమునందు ఎన్ని చతురశ్రపు అంగుళములు లుండునో అదే చతురశ్ర మందు 25 చతురశ్రపు అంగుళములు అని వర్గక్షేత్రఫల మగుచున్నది. ఈ 5 అంగుళముల యొక్క భుజము గలవానికి ఉన్న చతురశ్ర మగును. గుణకారము వలన చతురశ్రపుఫలము. ఇట్లు పొడవు వెడల్పుల గుణనము చేసిన చతురశ్ర ప్రమాణము చేయగును. దీనినే శాస్త్రకారులు ఫలమనియు గణితమనియు

వ్యవహరించి యున్నారు. క్షేత్రఫలము ఏకరూపాయనియు, చతురశ్రమనియు వ్యవహరింపబడుచున్నది.

ప్రకారాంతరేణ వర్గయోగాద్యానయనసూత్రం సార్ధవృత్తం

రాశ్యో రంతరవర్గేణ ద్విఘ్నే ఘాతే యుతే తయోః।
వర్గయోగో భవే దేవం తయో ర్యోగాంతరాహతిః॥ ౬౭॥
వర్గాంతరం భవే దేవం జ్ఞేయం సర్వత్ర ధీమతా॥ ౬౮॥

టీ॥ రాశ్యోః = రెండు రాసులయొక్క, ఘాతే = గుణనము, ద్విఘ్నే = రెండుచే గుణింపబడినదై, అంతరవర్గేణ = రాశ్యంతరవర్గముతో, యుతే = కలుపబడినదై, తయోః = ఆ రాసులయొక్క, వర్గయోగః = వర్గయోగము, భవేత్ = అగును.


ఏవం = ఈప్రకారముగ, తయోః = ఆ రాసులయొక్క యోగాంతరాహతిః = యోగముయొక్కయు అంతరముయొక్కయు గుణనము, వర్గాంతరం = వర్గములయంతరము, భవేత్ = అగును. ఏవం = ఈప్రకారము, ధీమతా = బుద్ధిమంతునిచే, సర్వత్ర = అంతట, జ్ఞేయం = తెలియదగినది.

151. ప్ర. ఏరెండు రాసులను వర్గయోగము చేయవలయునో ఆరెండు రాసులను పరస్పరము గుణించి, రెండుచే గుణింపవలెను. అందు ఆరాసులను అంతరమును గుణించి, ఆ అంతరముయొక్కవర్గమును కలుపవలెను. ఇది వర్గయోగమగును.

రెండు రాసులను వర్గాంతరము తెలిసికొనవలెనన్నచో రాశియోగమును రాశ్యంతరముచే గుణింపవలెను. వర్గాంతరమగును. (104 ప్ర. 106 ప్ర. చూ.)

ఉపపత్తి : $(యా + కా) \times (యా - కా) = (యా^2 - కా^2)$ ఇది వర్గాంతరోపపత్తి. $(యా - కా)^2 = యా^2 + కా^2 - 2\,యాకా$ అగుచున్నది.

ఇందు 2 యా కా కలిపినచో $యా^2 + కా^2$ వీని వర్గయోగమే సిద్ధించుచున్నది. ఇది వర్గయోగోపపత్తి.



న్యాసః। కోటిశ్చతుష్టయం యత్ర దోస్త్రయం తత్ర కా శ్రుతిః। కోటిః ౪ భుజః ౩ అనయోర్ఘాతో ౧౨ ద్విఘ్నః ౨౪ అంతరవర్గేణ ౧ యుతే వర్గయోగః ౨౫ అస్య మూలం ౫ కర్ణః॥ అథ కర్ణభుజాభ్యాం కోట్యానయనం,


న్యాసః. కర్ణః ౫ భుజః ౩ అనయోర్యోగః ౮ పునరేతయో రంతరేణ ౨ ఘాతో వర్గాంతరం ౧౬ అస్య మూలం ౪ కోటిః— అథ భుజజ్ఞానం — కోటిః ౪ కర్ణః ౫. ఏవం జాతో భుజః ౩.

భుజకోటులను తెలిసి కర్ణము తెలియుటకు కోటి 4 భుజ 3, వీటిగుణకారము 12 దీనిని 2 చే గుణించ 24, ఇందు కోటిభుజాంతరము 4—3=1. దీనియొక్క వర్గము 1 దీని కలుప 25 కర్ణవర్గమగును. దీనిమూలము 5 కర్ణము. ఇట్లు భుజకర్ణములు తెలిసి కోటి తెలియవలెనన్న వానియోగము 5+3=8 అంతరము 5—3=2 చే గుణించ 8×2=16 దీనివర్గమూలము 4 కోటి. ఇట్లు (5+4)×(5—4) =9 దీనిమూలము భుజమగుచున్నది.

ఉదాహరణమ్.

సాంఘ్రిత్రయమితో బాహుర్యత్ర కోటిశ్చ తావతీ।
తత్ర కర్ణప్రమాణం కిం గణక బ్రూహి మే ద్రుతమ్॥

తా॥ భుజ 3¼ ఉన్నది. కోటియు 3¼ అంతయే యున్నది. ఆ క్షేత్రమునందు గణకుడా! కర్ణమెంతయగును? నాకు శీఘ్రముగ చెప్పుము.



న్యాసః భుజః ౧౩/౪ కోటిః ౧౩/౪ అనయోర్వర్గయోగః ౧౬౯/౮ అస్య మూలాభావాత్ కరణీగతమేవాయం కర్ణః.

ఇచట $\frac{13}{4}$ భుజ, కోటియు $\frac{13}{4}$, ఈ రెండింటియొక్కయు వర్గయోగము.

$$\left(\frac{13}{4}\right)^2 + \left(\frac{13}{4}\right)^2 = \frac{169}{16} + \frac{169}{16} = \frac{338}{16} = \frac{169}{8}$$

ఈసంఖ్యయొక్క వర్గమూలము లభింపదు. ఈవర్గమూలమే కర్ణమగును. అనగా ఈసంఖ్యకు పూర్ణాత్మక వర్గమూలము గలదు, అంశాత్మకవర్గమూలము లభింపదు. కావున ఆసన్న మూలము మాత్రము గ్రహింపవలయును, ఇట్లు వర్గమూలము లభింపని వర్గమూలములు గలిగిన సంఖ్య కరణియనిచెప్పబడును. అనగా, క $\frac{169}{8}$ = $\sqrt{\frac{169}{8}}$ అని వ్యక్తము గ్రహింపవలసియున్నది. (ఆసన్నమూలము 8 ప్ర. చూడుము.)

ఆసన్నమూలజ్ఞానార్థముపాయః కరణసూత్రమ్.

౧౩౭ సూత్ర. వర్గేణ మహతేష్టేన హతాచ్ఛేదాంశయోర్వధాత్।
పదం గుణపదక్షుణ్ణచ్ఛిద్భక్తం నికటం భవేత్॥ ఉ ౧/౩

అయం కర్ణవర్గః ౧౬౯/౮ అస్య చ్ఛేదాంశఘాతః ౧౩౫౨ అయం లక్షఘ్నః ౧౩౫౨౦౦౦౦౦ అస్యాసన్నమూలం ౧౧౬౨౭ ఇదం గుణమూల ౧౦౦ గుణితచ్ఛేదేన ౮౦౦ భక్తం లబ్ధమాసన్నపదమ్ ౧౪ ౪౨౭/౮౦౦ అయం కర్ణః ఏవం సర్వత్ర.

టీ॥ ఇష్టేన = అభీష్టమగు, మహతా = పెద్దదియగు, వర్గేణ = వర్గముచే, హతాత్ = గుణింపబడిన, ఛేదాంశయోః = హారలవములయొక్క, వధాత్ = గుణకారమువలన, పదం = వర్గమూలము, గుణపదక్షుణ్ణచ్ఛిద్భక్తం = గుణకారమైన పెద్దవర్గముయొక్క మూలముచే గుణింపబడినహారముచే భాగింపబడినది, నికటం = సమీపమూలము, భవేత్ = అగును. (దీనివివరమునకుపూర్వ 81 వ ప్ర. చూ. అచట వ్రాయబడినది గాక, వివర మిచ్చుచున్నారము.)

ఉదా॥ కర్ణమునకు కరణిగతమగువర్గము $\frac{169}{8}$ హారలవములచే లవమును గుణింప 169×8 = 1352 దీనిని 100 యొక్క వర్గము 10000 చే గుణింప 13520000 దీని

రాయొక్క నిరగ్రమూలము 3877, దీనిని హారము 8చే గుణింపబడిన 100చే భాగింపగ

$3877 \div 800 = \frac{3877}{800} = 4\frac{477}{800}$ ఇది కర్ణమని తెలియబడుచున్నది. దీనిని

దశాంశసంఖ్యలోనికి మార్చినచో 4.846 ఇట్లు అగుచున్నది.

ప్రశ్నములు.

[1] కోటి 400 లింకులు భుజ 300 లింకులు కర్ణమెంత ?

[2] కర్ణము 1000 లింకులు కోటి 600 లింకులు భుజయెంత ?

[3] కర్ణము 1500 లింకులు భుజ 900 లింకులు కోటియెంత ?

[4] ఒక లంబకోణక్షేత్రమునందు భుజ 300 లింకులు కోటి 800 లింకులు ఉండెను, దానికర్ణమెంతయుండును ?

[5] ఒకవర్గక్షేత్రమునందు భుజప్రమాణము 400 లింకులు. అందలికర్ణముయొక్క ఆసన్న మూలమును తెల్పుము.

[6] ఆవర్గక్షేత్రము కర్ణరేఖచే రెండుభాగములుగ చేయబడినచో ఒక్కొక భాగమునందలి చతురస్రమెంతయుండును ?

[7] ఒకజాత్యక్షేత్రమునందు కోటి 12 అంగుళములు భుజ 4·7 అంగుళములు. ఆక్షేత్రమునందలి కర్ణమెంత ?

[8] ఒకజాత్యక్షేత్రమునందు కర్ణము 1గజ మగుచున్నది. అందలి భుజ 0·292372, కోటి యెంతయుండును ?

[9] ఆక్షేత్రమునందు కోటి ·956305 ఉన్నచో భుజయెంత ?

త్ర్యస్రస్య జాత్యే కరణసూత్రం వృత్తద్వయమ్.

ఇష్టో భుజోఽస్మాద్ద్విగుణేష్టనిఘ్నా దిష్టస్యకృత్యైకవియుక్తయాప్తం।
కోటిః పృథక్సేష్టగుణా భుజోనా కర్ణో భవేత్త్ర్యస్రమిదంహి జాత్యం॥౧౩౨

ఇష్టో భుజస్తత్కృతిరిష్టభక్తా ద్విస్థాపితేష్టోనయుతార్ధితా వా।
తౌ కోటికర్ణావితి కోటితో వా బాహుశ్రుతీ వాకరణీగతే స్తః॥ ౧౩౩

టీ॥ ఇష్టోభుజః = (ఒక) ఇష్టసంఖ్యభుజము, ద్విగుణేష్టనిఘ్నాత్ = (రెండవ) ఇష్టాంకమును రెట్టించి దానిచే గుణింపబడిన, అస్మాత్ = మొదటియిష్టాంకమువలన, ఏకవియుక్తయా = ఒకటిచే తీసివేయబడిన, ఇష్టస్యకృత్యా = రెండవయిష్టాంకముయొక్క వర్గముచే, ఆప్తం = భాగింపగావచ్చినలబ్ధము, కోటిః = కోటియగును. పృథక్ = వేరుగ (ఉంచబడిన) సా = ఆకోటి, ఇష్టగుణా = (రెండవ) ఇష్టాంకముచే గుణింపబడినదై, భుజోనా = భుజచే తీసివేయబడినదైన, కర్ణః = కర్ణము, భవేత్ = అగును, ఇదం = ఈ త్ర్యస్రం = త్రిభుజము, జాత్యంహి = జాత్యము అగును.

వా = లేక, ఇష్టః = ఇష్టసంఖ్య, భుజః = భుజము, తత్కృతిః = ఆభుజవర్గము, ఇష్టభక్తా = రెండవయిష్టాంకముచే భాగింపబడినదై, ద్విస్థాపితా = రెండుచోట్ల స్థాపింపబడినదై, ఇష్టోనయుతా = (రెండవ) ఇష్టాంకముచే, ఒకచో తీసివేయబడినదియు, ఒకచో కలుపబడినదియునై, అర్ధితా = అర్ధింపబడినదైనచో, తౌ = ఆయర్ధింపబడిన సంఖ్యలు, కోటికర్ణౌ = కోటికర్ణములు, ఇతి = ఈప్రకారము, కోటితోవా = కోటివలననైనను, అకరణీగతే = కరణీగతములుకాని, బాహుశ్రుతీ = భుజకర్ణములు, స్తః = అగుచున్నవి.

౧౩౩ ప్ర. భుజవర్గముయొక్కయు కర్ణవర్గముయొక్కయు అంతరముయొక్క మూలము కోటియగును, కోటివర్గముయొక్కయు కర్ణవర్గముయొక్కయు అంతరముయొక్క మూలము భుజయగును, భుజవర్గముయొక్కయు కోటివర్గముయొక్కయు యోగముయొక్క మూలము కర్ణమగును. పరిమితసంఖ్యలు (అనగా నిరగ్రమూలసంఖ్యలు లేక ఆసన్నమూలసంఖ్యలు కానివి) యగునట్లు జాత్యక్షేత్రమునందలి భుజకోటికర్ణములు కల్పించు మార్గము.

1. రెండు ఇష్టసంఖ్యలను కల్పింపుము. మొదటి ఇష్టసంఖ్యయే భుజము. ఆభుజను ద్విగుణితమైన రెండవయిష్టాంకముచే గుణింపుము. దానిని రెండవయిష్టాంకముయొక్క వర్గమువలన ఒకటితీసివేయగావచ్చు సంఖ్యచే భాగింపగా వచ్చులబ్ధము కోటి. ఆకోటిని రెండవయిష్టాంకముచే గుణించి దానివలన భుజనుతీసివేయగా వచ్చుసంఖ్య కర్ణము. ఇది జాత్యత్రిభుజ మగును.

2. మొదటియిష్టసంఖ్య భుజ. ఆభుజవర్గమును రెండవయిష్టాంకముచే భాగించి రెండుస్థలములనుంచి ఒకచో రెండవయిష్టసంఖ్యను వ్యవకలింపుము. ఒకచో కలుపుము.


రెండించితివన్న అర్ధించగాను, అవి క్రిమముగ కోటికర్ణములగును. ఇట్లు కోటిచేతన ఇష్టము భుజకర్ణము లగును. అనగా ఆయా వాటి వర్గయోగవర్గాంతరముల వలన త్రిభుజాకార క్షేత్రముల కల్పించును.

ఉదాహరణం.


భుజే ద్వాదశకే యౌ యౌ కోటికర్ణావనేకధా।
ప్రకారాభ్యాం వద క్షిప్రం తౌ తావకరణాగ్రతః॥ ౨౦౫॥

న్యాసః భుజః ౧౨ ఇష్టమ్ ౨ అనేనద్విఘ్నేన ౪ గుణితో భుజః ౪౮ ఇష్ట ౨ కృత్యా ౪ ఏకోనయా ౩ భక్తో లబ్ధా కోటిః ౧౬ ఇయమిష్టగుణితా ౩౨ భుజోనా జాతః కర్ణః ౨౦ త్రిభిరిష్టేన వా కోటిః ౯ కర్ణః ౧౫ పంచభిర్వా కోటిః ౫ కర్ణః ౧౩ ఇత్యాది। అథద్వితీయప్రకారేణ భుజః ౧౨ అస్యకృతిః ౧౪౪ ఇష్టేనద్వికేన ౨ భక్తా లబ్ధమ్ ౭౨ ఇష్టేన ౨ ఊనం ౭౦ యుతం ౭౪ అర్ధితౌ జాతౌ కోటికర్ణౌ ౩౫, ౩౭ ఏవమిష్టేన చతుష్కేణ వా ౧౬, ౨౦ షట్కేన వా ౯, ౧౫.

తా॥ మనవతి ఇష్టాంకము 12 భుజ మగునో అనేకత్రికోణములుగ ఏయే కోటికర్ణములగునో ఆయా కోటికర్ణములను కరణీగతములుగాని వానిని శీఘ్రముగ చెప్పుము.



ఇచట 12 భుజము అనుకొనుచో, ఇష్టము 2 గాను నిర్ణయించినను దీని 2 చే గుణించ 4 దీనిచే భుజ 12 ను గుణించ 48 దీనిని ఒకటిచేత తీసివేయబడిన ఇష్ట 2 వర్గము 4 అనగా 4—1=3 చే భాగించ 16 ఇది కోటి, దీనిని 2 చే గుణించ 32 దీనినుండి భుజ్యూనించ 20 కర్ణము. ఇట్లు 3 ఇష్టసంఖ్య అగుచో ఆభుజ 12 వలన కోటికర్ణములు 9, 15 లగుచున్నవి. ఇష్టసంఖ్య 4 అగుచో కోటి 5 కర్ణము 13 అగుచున్నవి. ఇష్టసంఖ్య 5 అగుచో కోటి 5 కర్ణము 13 ఇట్లు ఇష్ట సంఖ్యల బట్టి ఆ 12 భుజమునకు పెక్కు కర్ణములు బహువిధములుగ రాగలవు.



(2) ప్రకారము ఇష్టసంఖ్య 2 అగుచో భుజ 12 వర్గము 144 ఇష్టము 2 చే భాగించ 72 ఇష్టముకలుప 74 ఇష్టమును వ్యవకలించ 70 అర్ధించ 37 కర్ణము, 35 కోటి, ఇట్లు ఇష్టము 4 అగుచో కర్ణము 20 కోటి 16 ఇష్టము 6 అగుచో కోటి 9, కర్ణము 15, ఇట్లు ఇష్టసంఖ్యలబట్టి ఒకే భుజమునకు అనేక విధములగు కోటికర్ణములగును. ఒకటే భుజమును కొనుచో రెండువిధ కోటియగును. కాన ఇట్లు కోటి వలన ఇష్టసంఖ్యనుబట్టి భుజకర్ణములగును.

(1) ఉపపత్తి: $\text{క} = \text{కో} \times \text{ఇ} - \text{భు}$ ఇట్లు కల్పించినచో
$\text{క}^2 = \text{కో}^2.\text{ఇ}^2 - 2\,\text{కో}.\text{ఇ}.\text{భు} + \text{భు}^2$ కావున

$$\text{క}^2 - \text{భు}^2 = (\text{కో}^2.\text{ఇ}^2 - 2\text{కో}.\text{ఇ}.\text{భు} + \text{భు}^2) - \text{భు}^2 = \text{కో}^2\text{ఇ}^2 - 2\,\text{కో}.\text{ఇ}.\text{భు}$$

$= \text{కో}^2$ రెండువైపులను కోటిచే భాగించ $\text{కో}.\text{ఇ}^2 - 2\,\text{ఇ}.\text{భు} = \text{కో}$

$$\therefore \text{కో}.\text{ఇ}^2 - \text{కో} = 2\,\text{ఇ}.\text{భు} = \text{కో}(\text{ఇ}^2 - 1) = 2\,\text{ఇ}.\text{భు}$$

$$\therefore \text{కో} = \frac{2\,\text{ఇ}.\text{భు}}{\text{ఇ}^2 - 1}$$ అగుచున్నది.

ఇది మొదటి ప్రకారమున ఉపపత్తి.

(2) ఉపపత్తి:—భుజ తెలిసినసంఖ్యగుటచే ఇష్టసంఖ్య కోటికర్ణాంతర మగుచో భుజవర్గము రాశిద్వయవర్గాంతరము. ఇష్టసంఖ్య రాశ్యంతరము ఇట్లు రాశిద్వయము తెలియబడును. (104 ప్ర. చూ) ఎట్లనగా:—

వర్గాంతరము $= \text{భు}^2$ రాశ్యంతరం $= \text{ఇ} \therefore \dfrac{\text{భు}^2}{\text{ఇ}} =$ యోగ

$$\frac{\text{యో} - \text{ఇ}}{2} = \left(\frac{\text{భు}^2}{\text{ఇ}} - \text{ఇ}\right) \div 2 = \text{కోటి}\quad \frac{\text{యో} + \text{ఇ}}{2} = \left(\frac{\text{భు}^2}{\text{ఇ}} + \text{ఇ}\right) \div 2 = \text{కర్ణము}.$$

అథేష్టకర్ణాత్ కోటిభుజానయనే కరణసూత్రం వృత్తం.

ఇష్టేననిఘ్నాద్ద్విగుణాచ్చ కర్ణాదిష్టస్య కృత్యైకయుజా యదాప్తం।
కోటిర్భవేత్సా పృథగిష్టనిఘ్నీ తత్కర్ణయోరంతరమత్ర బాహుః॥ ౨౦౬

ఇష్టవర్గేణ సైకేన ద్విఘ్నః కర్ణోఽథవా హృతః।
ఫలోన శ్రవణః కోటిః ఫల మిష్టగుణం భుజః॥ ౧౫౧

టీ॥ ఇష్టేన = ఇష్టాంకముచే, నిఘ్నాత్ = గుణింపబడినదియు, ద్విగుణాత్ = రెండుచే గుణింపబడినదియునగు, కర్ణాత్ = కర్ణమువలన, ఏకయుజా = ఒకటితో గూడినదగు, ఇష్టస్యకృత్యా = ఇష్టాంకముయొక్క వర్గముచే, యత్ లబ్ధం = (భాగింప) ఎంతలబ్ధమగునో (అది), కోటిః = కోటి, భవేత్ = అగును. సా = ఆకోటి. పృథక్ = వేరుగ, ఇష్టనిఘ్నా = ఇష్టాంకముచే గుణింపబడినదై (చేయబడినది) తత్కర్ణయోః = ఇష్టగుణకోటి యొక్కయు, కర్ణముయొక్కయు అంతరం = అంతరము, అస్త్రే = ఈకర్ణముగల క్షేత్రమునందు, బాహుః = భుజ.

అథవా = లేక, సైకేన = ఒకటితో గూడిన ఇష్టవర్గేణ = ఇష్టాంకవర్గముచే, ద్విఘ్నః = రెండుచే గుణింపబడిన, కర్ణః = కర్ణము, హృతః = భాగింపబడినదై, చేయబడినది, ఫలోనః = (ఆ)లబ్ధముచేత విడిచేయబడిన, శ్రవణః = కర్ణము, కోటిః = కోటి, ఇష్టగుణం = ఇష్టాంకముచే గుణింపబడిన, లబ్ధము, భుజః = భుజ.

151. సూ॥ కర్ణము తెలిసినచో ఇష్టసంఖ్యచే భుజకోటులం జెప్పుట.


(1) కర్ణమును ఇష్టాంకముచే గుణించి రెంటిచే గుణింపుము. దీనిని ఇష్టాంకవర్గమునకు ఒకటినికలిపి ఆసంఖ్యచే భాగింపుము, లబ్ధము కోటి. కోటిని ఇష్టాంకముచే గుణింపగ వచ్చిన సంఖ్యయొక్కయు కర్ణముయొక్కయు అంతరము భుజ.

(2) కర్ణమును రెట్టించి దానిని ఇష్టాంకవర్గమునకు ఒకటి చేర్చగా వచ్చు సంఖ్యచే భాగింపుము. ఆలబ్ధమును కర్ణమువలన వ్యవకలింప శేషము కోటి, ఆలబ్ధమును ఇష్టాంకముచే గుణింప భుజయగును.

ఉదాహరణము

పంచాశీతిమితే కర్ణే యాన్ యాన్ బాహుకోటికౌ।
స్ఫుటాం కోటిభుజౌ తౌ తౌ వద కోవిద సత్వరం॥ ౧౫౨॥


ప్ర॥ కర్ణము 85 యున్నచో కరణీగతములుగాని కోటిభుజములు ఎన్ని యేర్పడును? ఆయాకోటిభుజములను శీఘ్రముగా! త్వరగ చెప్పుము.



న్యాసః। కర్ణః ౮౫ అయం ద్విగుణః ౧౭౦ ద్వాభ్యామిష్టేన హతః ౩౪౦ ఇష్టం ౨ కృత్యా సైకయా ౫ భక్తే జాతా కోటిః ౬౮ ఇయం మిష్టగుణా ౧౩౬ కర్ణ ౮౫ వియోగే జాతో భుజః ౫౧ చతుష్కేణేష్టేన వా కోటిః ౪౦ భుజః ౭౫

ద్వితీయప్రకారేణాపి కర్ణః ౮౫ ద్విఘ్నే నేష్టేన జాతౌ కోటిభుజౌ ౫౧, ౬౮ చతుష్కేణ వా కోటిః ౪౦ భుజః ౭౫ అత్ర దోః కోట్యోస్త్వభ్యాం మభేదవశ కేవలం న స్వరూపభేదః

(1) కర్ణము 85 దీనిని రెట్టింప 170 ఇష్టాంకము 2చే గుణింప 340 ఇష్టాంక 2 వర్గము 4 నందొకటికలిపి 5చే భాగింప 68 కోటి. దీనిని ఇష్టము 2చే గుణింప 136 కర్ణము 85 ను వ్యవకలింప 51 భుజ, ఇష్టాంకము 4 అగుచో కోటి40 భుజ75



(2) ద్వితీయప్రకారము కర్ణము 85 ను రెట్టింప 170 ఇష్టము 2 యొక్క వర్గము 4 నందొకటికలిపి 5 దీనిచే భాగింప 34 లబ్ధము. ఈలబ్ధమును కర్ణము వలన వ్యవకలింప 85 — 34 = 51 కోటి. లబ్ధమును ఇష్టము2చే గుణింప 34 × 2 = 68 భుజ ఇష్టము 4 అగుచో అప్రకారము 85 కర్ణమునందు కోటి40 భుజ75 అగుచున్నవి.

కర్ణము15 గల క్షేత్రమునందు ఇష్టము 2 అగునప్పుడు పై (2)వ ప్రకారము ద్విగుణితకర్ణము 30ను ఇష్టవర్గము 4న నొకటిని చేర్చి 5చే భాగింప 6 లబ్ధము, దీనిని కర్ణము 15లో వ్యవకలింప 9 కోటి. లబ్ధము 6ను ఇష్టము 2చే గుణింప భుజ 12 అగుచున్నది.

(1) ఉపపత్తి: ఇ. కో — క = భుజ, కో = కోటి, క = కర్ణ ఇట్లుగల్పించిన

$$భుజవర్గ = ఇ^2.కో^2 - 2\ ఇ.కో.క + క^2$$

$$\therefore కో^2 = క^2 - భు^2 = - ఇ^2.కో^2 + 2\ ఇ.కో.క$$

$\therefore$ 2 ఇ. కో. క = కో^{2}(ఇ^2 + 1) యిరుపక్షములను కోచే భాగించిన

2 ఇ. క = కో(ఇ^2 + 1) $\therefore$ కో = $\frac{2.\ ఇ.\ క}{ఇ^2 + 1}$ ఇట్లుపపన్నము అగుచున్నది.

(2) ఉపపత్తి: క — కో = $\frac{క\ 2}{ఇ^2 + 1}$ = ఫ, ఇట్లుకల్పించిన క — ఫ

= కో అగును. కావున కో^{2} = క^2 − 2క.ఫ + ఫ^2 $\therefore$ క^2 − కో^{2} = 2క.ఫ − ఫ^2 = భు^{2}

$\because$ ఫ = $\frac{క\ 2}{ఇ^2 + 1}$ $\therefore$ 2 క.ఫ − ఫ^2 = $\frac{2క.2క}{ఇ^2 + 1}$ − $\frac{(2క)^2}{(ఇ^2 + 1)^2}$ = భు^{2}

= $\frac{4క^2}{ఇ^2 + 1}$ − $\frac{4క^2}{(ఇ^2 + 1)^2}$ = $\frac{4క^2.ఇ^2 + 4క^2 - 4క^2}{(ఇ^2 + 1)^2}$ = $\frac{4క^2.ఇ^2}{(ఇ^2 + 1)^2}$ = భు^{2}

= $\left\{\frac{2క.ఇ}{ఇ^2 + 1}\right\}^2$ = భు^{2} $\therefore$ భు = $\frac{2క.ఇ}{ఇ^2 + 1}$ = $\frac{2క}{ఇ^2 + 1}$ × ఇ ఇచట $\frac{2క}{ఇ^2 + 1}$ = ఫ,

కావున భు = ఫ × ఇ ఇట్లు ఉపపన్నమగుచున్నది.

అథేష్టాభ్యాం భుజకోటికర్ణానయనే కరణ సూత్రం వృత్తార్ధమ్.

ఇష్టయో రాహతి ర్ద్విఘ్నీ కోటి ర్వర్గాన్తరం భుజః।
కృతియోగ స్తయో రేవ కర్ణ శ్చాకరణీగతః॥ ౧౪౧


టీ॥ ఇష్టయోః = ఇష్టాంకములయొక్క, ఆహతిః = గుణనము, ద్విఘ్నీ = రెండుచేగుణింపబడినదై, కోటిః = కోటియగును, వర్గాన్తరం భుజః = (ఇష్టసంఖ్యలయొక్క) వర్గములయొక్క అంతరము భుజ, తయోరేవ = ఆ ఇష్టాంకములయొక్కనే, కృతియోగశ్చ = వర్గయోగముకూడ, అకరణీగతః కర్ణః = కరణీగతముకాని కర్ణము.

౧౬౫. వ్రి. తా॥ రెండు ఇష్టాంకములను కల్పింపుము. ఒకదానిచే ఒకదానిని గుణించి రెట్టించిన కోటియగును. ఆ రెండు ఇష్టాంకములయొక్కయు వర్గాంతరము భుజయగును, వర్గయోగము కర్ణమగును.


ఉదాహరణం

ఇష్టై ర్యై స్త్ర్యస్రం భవే జ్జాత్యం కోటిదోశ్శ్రుతిభి స్సఖే।
త్రీన్ వ్యవిదితా న్నేతాన్ క్షిప్రం బ్రూహి విచక్షణ॥ ౭౦॥

తా॥ మిత్రమా! విద్వాంసుడా! ఏయేయిష్టాంకములచే జాత్యక్షేత్రములకు అట్టి భుజకోటికర్ణములు కొన్ని చెప్పుము.



న్యాసః ఇష్టే ౨, ౧ అభ్యాం కోటి భుజకర్ణాః ౪, ౩, ౫ అథవా ఇష్టే ౨, ౩ అభ్యాం కోటి భుజకర్ణాః ౧౨, ౫, ౧౩ అథవా ఇష్టే ౨, ౪ అభ్యాం కోటిభుజకర్ణాః ౧౬, ౧౨, ౨౦ ఏవమనేకధా.



ఇచట 2, 1 ఇష్టాంకములు కల్పించినచో వానిగుణిత 2 × 1 × 2 = 4 కోటియగును. ఇష్టసంఖ్యావర్గాంతరము $2^2 - 1^2 = 4 - 1 = 3$ భుజ అట్లు వర్గయోగము 4 + 1 = 5 కర్ణము. ఇష్టసంఖ్యలు 2, 3 అయినచో ఇష్టములగుణనము 2 × 3 = 6, రెట్టించిన 6 × 2 = 12 కోటి ఇష్టములవర్గాంతరము 9 − 4 = 5 భుజ, వర్గయోగము 9 + 4 = 13 కర్ణము. ఇట్లు ఇతరములగు ఇష్టసంఖ్యలచే అనేకములగు కోటిభుజకర్ణములగుచున్నవి.

ఉపపత్తి: యా. కా ఇష్టసంఖ్యలు, యా^{2} + కా^{2} = కర్ణ, యా^{2} − కా^{2} = భుజ. ఇట్లు కల్పింపగా కో^{2} = క^2 − భు^{2} = {(యా^{2} + కా^{2}) + (యా^{2} − కా^{2})} × {(యా^{2} + కా^{2}) − (యా^{2} − కా^{2})} (151 వ్రి. చూ)

$\therefore$ క^2 − భు^{2} = 2 యా^{2} × 2కా^{2} = 4 యా^{2}.కా^{2} = కో^{2}

$\therefore$ కో = 2 యా. కా అగుచున్నది.

ఇట్లు ఈపద్ధతి యుపపన్నమగుచున్నది.

కర్ణకోటియుతౌ భుజేచ ఘ్నాతే పృథక్కరణాయపూర్వత్రివృత్తం
వంశాగ్రమూలాంతరభూమివర్గో వంశోద్ధృతస్తేనపృథగ్యుతోనౌ।
వంశౌ తదర్ధే భవతః క్రమేణ వంశస్యఖండే శ్రుతికోటిరూపే॥ ౧౪౩

టీ॥ వంశాగ్రమూలాంతరభూమివర్గః = (వంశ = వెదురు) వంశాగ్రమునకును, వంశమూలమునకును మధ్యనున్న భూమియొక్క వర్గము, వంశోద్ధృతః =

లంబపరిమాణమునచే భాగింపబడినదై చేరునదిగనుక, లేద = లబ్ధముచే, లంబ = లంబమును, వృక్షాగ్ర—తీరము యొక్కకొన = కలుపబడినదిగనుక వేయబడినచో దానిచే, వర్గ = వాటియొక్క సగములు, క్రమేణ = క్రమముగచే, కోటి కర్ణవర్గాంతరము = కర్ణముకోటియును నైన వంశఖండములు

(దీనితాత్పర్యము ఉదాహరణ శ్లోకాంతరము చూడుము)

ఉదాహరణం

యదిసమభువి వేణుర్ద్విత్రిపాణిప్రమాణో గణక పవనవేగాదేకదేశే సభగ్నః। భువి నృపమితహస్తేష్వఙ్గలగ్నం తదగ్రం కథయ కతిషు మూలాదేష భగ్నః కరేషు॥ ౭౧


తా: గణకుడా! ఒకసమప్రదేశమందు 32 హస్తములు పరిమాణముగల వెదురు గాలియొక్కవేగముచే ఒకప్రదేశమునందు కొంచెము విరిగెను. ఆ వెదురుయొక్క కొన భూమియందు వెదురుయొక్క మొదటినుండి 16 హస్తములు దూరమునందు తగిలెను. మొదటినుండి ఎన్నిహస్తములందు ఆవెదురు విరిగినది? చెప్పుము.

ఇచట వంశాగ్రమునకును వంశమూలమునకును అంతరము 16 హస్తములు భుజ. భూమినుండి వంశముకొనవరకుగల ప్రదేశము కోటి. విరిగినప్రదేశమునుండి నేలతాకినకొనవరకుగల వంశఖండము కర్ణము. కాబట్టి వంశపరిమాణము కర్ణకోటియోగమగును. దీనివలన సూత్రము కల్పింపబడెను.

156. సూ. ఇట్లు కోటికర్ణయోగమున్ను భుజయున్ను తెలిసినచో భుజవర్గమును కర్ణకోటియోగముచే భాగింపుము. లబ్ధమును కర్ణకోటియోగమును (సంక్రమణం) చేయవలెను. ఒకచో కలుపుము, ఒకచో వ్యవకలింపుము. రెంటిని అర్ధించుము. యోగముయొక్క సగము కర్ణమగును. అంతరముయొక్క సగము కోటియగును. ఇవియే వెదురుయొక్క ఖండములు (అనగా కోటియెంతదూరము భూమినుండి అంత దూరమునందు విరిగెనని చెప్పవలసియున్నది)

న్యాసః. కర్ణకోటియుతిః ౩౨ భుజః ౧౬. లబ్ధే వేణోర్భఙ్గఖండే ౨౦, ౧౨

ఇచట వగ = వంశము, కవరిప్రదేశమున వంశము (వెదురు) విరిగినది. కాబట్టి కగ = వంశాధఃఖండము = కోటి వక = కవ = కర్ణము వంశోర్ధ్వఖండము



కఘ = భుజ = వంశాగ్రమూలాంతర భూమి వగ = వంశాగ్రము భూమి వరకు గల పరిమాణము కాబట్టి సూత్రోక్త రీతిచే

$$\frac{\text{కఘ}^2}{\text{వగ}} = \frac{16^2}{32} = \frac{256}{32} = 8 \text{ ఫలము.}$$

$$\frac{\text{వగ} + \text{ఫ}}{2} = \frac{32+8}{2} = 20 \text{ కర్ణము}$$

$$\frac{\text{వగ} - \text{ఫ}}{2} = \frac{32-8}{2} = 12 \text{ కోటి}$$

ఉపపత్తి:—(1) కోటికర్ణయోగమున్ను కోటికర్ణవర్గాంతరమున్ను తెలియునచో కోటికర్ణపరిమాణములు (104 సూ 1 అనుచే) సంక్రమణగణితముచే తెలియుచున్నవి. ఇచట అవర్గమే చెప్పబడెను

(2) రేఖాగణితరీత్యా కఘ = భుజ వగ = పెద్దకోటి వఘ = పెద్ద కర్ణము కచ = 'వఘ' కర్ణమందలి మధ్యబిందువునుండి వేసినలంబము

కవ = కఘ కాబట్టి కవచ, కఘచ త్రిభుజములు సమానములైయున్నవి


(రేఖాగణితము 6 అ 8 ప్రతిజ్ఞచే త్రిభుజసాదృశ్యముచే)

$$\text{కవ} = \frac{\text{వచ} \times \text{వఘ}}{\text{వగ}} = \frac{\text{వచ}}{\text{వగ}} \times \text{వఘ} = \frac{\text{వఘ}}{\text{వగ}} \times \frac{\text{వఘ}}{2} \therefore \text{వచ} = \frac{\text{వఘ}}{2}$$

$$\therefore \text{కవ} = \frac{\text{వఘ}^2}{2\text{వగ}} \text{ ఇచట } \text{వఘ}^2 = \text{వగ}^2 + \text{గఘ}^2 \therefore \text{కవ} = \frac{\text{వగ}^2 + \text{గఘ}^2}{2\text{వగ}}$$

$$= \frac{\text{వగ}^2}{2\text{వగ}} + \frac{\text{గఘ}^2}{2\text{వగ}} = \frac{\text{వగ}}{2} + \frac{\text{గఘ}^2}{2\text{వగ}} = \frac{\text{వగ} + \frac{\text{గఘ}^2}{\text{వగ}}}{2} = \frac{\text{వం} + \frac{\text{భు}^2}{\text{వం}}}{2}$$

ఇటు కవ—కగ—వంశోర్ధ్వఖండము కాబట్టి కోటికర్ణయుతిలోని కర్ణమగుచున్నది.



ఉపపత్తి: అగ² — కగ² = అక² (150 ప్ర)

కప = అగ + కగ ∴ $\frac{\text{అగ}^2 - \text{కగ}^2}{\text{అగ} + \text{కగ}} = \frac{\text{అక}^2}{\text{కప}}$ = అగ — కగ (104 ప్ర 1 అను)

రాశియోగాంతరములచే రాశిజ్ఞానము (103 ప్ర, చే) గలుగుచున్నది. పైపద్ధతికిని ఈపద్ధతికిని భుజకోటులకు నామభేదమే గాని యూహభేదములేకుంటచే భేదము లేదు. కావున ఉపపత్తియందును భేదములేదు.

కోటికర్ణాంతరే భుజే దృష్టే పృథక్కోటిశ్రుతీ గణక సూత్రేణ ప్రవక్తుం

భుజాద్వర్గితాత్కోటికర్ణాంతరాప్తం ద్విధా కోటికర్ణాంతరేణోనయుక్తం।
తదర్ధే క్రమాత్కోటికర్ణౌ భవేతామిదం ధీమతావేద్య సర్వత్ర యోజ్యం॥

టీ॥ వర్గితాత్ = వర్గింపబడిన, భుజాత్ = భుజమునకు, కోటికర్ణాంతరాప్తం = కోటికర్ణాంతరముచే భాగింపగావచ్చినలబ్ధము ద్విధా = రెండుచోట్ల నుంచ బడినదై కోటికర్ణాంతరేణోనయుక్తం = కోటికర్ణాంతరముచే తీసి వేయబడినదియు కలుపబడినదియు చేయవలెను. తదర్ధే = ఆఅంతరముయొక్కయు యోగము యొక్కయు అర్ధములు క్రమాత్ = క్రమముగ కోటికర్ణౌ భవేతాం = కోటికర్ణములగును ధీమతా ఇదం అవేద్య సర్వత్ర యోజ్యం = బుద్ధిమంతునిచే నిది తెలిసి కొని అంతటను చేయవలెను.

158. ప్ర. కోటికర్ణముల యంతరమున్ను భుజమున్ను తెలిసినచో భుజ వర్గమును కోటికర్ణాంతరముచే భాగించగవలబ్ధమును కోటికర్ణాంతరముచే తీసి కలిపి యుంచవలెను. ఒకచో నుంచబడిన దానియొక్కయు అర్ధములు క్రమముగ కర్ణము కోటి యును కాగలవు.


సఖేపద్మతన్మజ్జనస్థానమధ్యంభుజః కోటికర్ణాంతరంపద్మదృశ్యం।
నలఃకోటిరేతన్మితంస్యాద్యదంభో వదైవంసమానీయపానీయమానం॥

టీ॥ (వూ. ఉదా॥) మిత్రుడా! పద్మముయొక్కయు ఆపద్మము మునిగిన స్థానముయొక్కయు మధ్యభాగము భుజ, పద్మముయొక్క కనుపించుభాగము కోటి కర్ణాంతరము, పద్మనాళము (నీటిలోనున్న భాగము) కోటి, జలముకోటియంతయేయా అంతయనుకొనిన పైసూత్రప్రకారము కోటినితెలుసుకొని దానిచే జలమానమును చెప్పుము.

ఉదాహరణం

చక్రక్రౌంచాకులితసలిలే క్వాపి దృష్టం తటాకే తోయాదూర్ధ్వం కమల కలికాగ్రం వితస్తిప్రమాణం। మందం మందం చలిత మనిలేనాహతం హస్తయుగ్మే తస్మిన్మగ్నం గణక కథయ క్షిప్రమంభః ప్రమాణం॥

టీ॥ గణకుడా! చక్రవాకములచేతను క్రౌంచములచేతను వ్యాకులమైన జల ముగల ఒకానొక సరస్సునందు జలముకంటె పైభాగమున తామరమొగ్గయొక్క కొన 12 అంగుళములు ప్రమాణమై కన్పట్టెను. వాయువుచే కొట్టబడినదై మెల్ల మెల్లగ చలించుచు నాపద్మము తొలుత కన్పట్టినచోటినుండి 2 హస్తముల (48 అంగుళముల) దూరమున జలములో మునిగెను. (ఆ మొగ్గయొక్క కొన నీటి పైభాగముతో సరిసమునట్లు కర్ణరూపమున నాళముతోగూడ నాపద్మము వంగినది) శీఘ్రముగ జలప్రమాణము (లోతు)ను చెప్పుము.



న్యాసః. కోటి కర్ణాంతరం $\frac{1}{2}$

భుజః ౨ లబ్ధం జలగాంభీర్యం $\frac{15}{4}$

ఇయంకోటిః. ఇయమేవకోటిః

కలికామానయుతాజాతఃకర్ణః $\frac{17}{4}$

కోటికర్ణాంతరము $\frac{1}{2}$ హస్తము. భుజ 2 హస్తములు భుజవర్గము 4ను కోటి కర్ణాంతరము $\frac{1}{2}$ చే భాగింప లబ్ధము 8ను కోటికర్ణాంతరమునుచే తీసి కలిపి

యర్ధించిన కోటి.కలిపి యర్ధించిన కర్ణము-పద్మము యొక్క మొత్తము ప్రమాణము.

ఉపపత్తి: క్షేత్రసాజాత్యమువలన అనుపాతముచే

పై క్షేత్రమునందు అచల అనుత్రిభుజమునందు అచల జాత్యము అచబజాత్య మున్నుగలవు. ఇవి తొలుతపశ్నమునందే చూపబడినవి. అట్లు అచరేఖయందు లంబమున్నది. అంబమును చేయుటవలన రెండుజాత్యములు అగుచున్నవి. అందు అల, బల రేఖలు సమములగుటచే అచలత్రిభుజము సమద్విబాహుకము కావున

ఉపపత్తి: $అగ^2 - కగ^2 = అక^2$ (150 ప్ర)

కచ = అగ + కగ ∴ $\frac{అగ^2 - కగ^2}{అగ + కగ} = \frac{అక^2}{కచ}$ = అగ − కగ (104 ప్ర 1 అను)

రాశియోగాంతరములచే రాశిజ్ఞానము (103 ప్ర, చే) గలుగుచున్నది. పైపద్ధతికిని ఈపద్ధతికిని భుజకోటులకు నామభేదమే గాని యొకభేదములేకుండుటచే భేదము లేదు. కావున ఉపపత్తియందును భేదములేదు.

కోటికర్ణాంతరే భుజే దృష్టే పృథక్కరణసూత్రం వృత్తం
భుజాద్వర్గితాత్కోటికర్ణాంతరాప్తం ద్విధా కోటికర్ణాంతరేణోనయుక్తం।
తదర్ధే క్రమాత్కోటికర్ణౌ భవేతామిదం ధీమతావేద్యసర్వత్ర యోజ్యం॥

టీ॥ వర్గితాత్ = వర్గింపబడిన, భుజాత్ = భుజమునుండి కోటికర్ణాంతరాప్తం = కోటికర్ణాంతరముచే భాగింపగావచ్చినలబ్ధము ద్విధా = రెండుచోట్ల నుంచవలెనని కోటికర్ణాంతరేణోనయుక్తం = కోటికర్ణాంతరముచే తీసి వేయబడినదియు కలుపబడినదియు చేయవలెను. తదర్ధే = అట్టిరాశులయొక్క యోగము యొక్క యర్ధములు క్రమాత్ = క్రమముగ కోటికర్ణౌ భవేతాం = కోటికర్ణములగును. ధీమతా ఇదం ఆవేద్యం సర్వత్ర యోజ్యం = బుద్ధిమంతునిచే నిది తెలిసికొని అంతటను చేయదగినది.

158. ప్ర. కోటికర్ణముల అంతరమున్ను భుజయున్ను తెలిసినచో భుజవర్గము కోటికర్ణాంతరముచే భాగింపగవచ్చిన లబ్ధమును కోటికర్ణాంతరముతో కలిపి తీసివేసి సగముచేయగా క్రమముగ కర్ణము కోటియు కాగలవు.


సఖే పద్మతన్మజ్జనస్థానమధ్యం భుజః కోటికర్ణాంతరం పద్మదృశ్యం।
నలః కోటిరేతన్మితం స్యాద్యదంభో వదైవం సమానీయ పానీయమానం॥

తా॥ (మూ. ఉదా॥) మిత్రమా! పద్మము యొక్కయు ఆపద్మము మునిగిన స్థానముయొక్కయు మధ్యభాగము భుజ, పద్మము యొక్క కనుపించుభాగము కోటికర్ణాంతరము, పద్మనాళము (నీటిలోనున్నభాగము) కోటి. జలము కోటియంతయై యుండునని పైసూత్రప్రకారము కోటిని తెలిసికొని దానిచే జలమానమును చెప్పుము.

ఉదాహరణం

చక్రక్రౌంచాకులితసలిలే క్వాపి దృష్టం తడాగే తోయాదూర్ధ్వం కమల
కలికాగ్రం వితస్తిప్రమాణం। మందం మందం చలితమనిలేనాహతం
హస్తయుగ్మే తస్మిన్మగ్నం గణక కథయ క్షిప్రమంభఃప్రమాణం॥

తా॥ గణకుడా! చక్రవాకములచేతను క్రౌంచములచేతను వ్యాకులమైన జలముగల ఒకానొక సరస్సునందు జలముకంటె పైభాగమున తామరమొగ్గయొక్క కొన 12 అంగుళములు ప్రమాణమై కన్పట్టెను. గాలిచే కొట్టబడినదై మెల్ల మెల్లగ చలించుచు తామరపువ్వు తొలుత కన్పట్టినప్రదేశమునకు 2 హస్తముల (48 అంగుళముల) దూరమున ఆతటాకములో మునిగెను, (ఆమొగ్గయొక్క కొన నీటి పైభాగముతో సరిపడునట్లు కర్ణరూపముగ నాళముతోగూడ తామరపువ్వు వంగినది) శీఘ్రముగ జలప్రమాణము (లోతు)ను చెప్పుము.



న్యాసః. కోటి కర్ణాంతరం $\frac{1}{2}$

భుజః 2 లబ్ధం జలగాంభీర్యం $\frac{15}{4}$

ఇయం కోటిః. ఇయమేవ కోటిః

కలికామానయుతా జాతః కర్ణః $\frac{17}{4}$

కోటికర్ణాంతరము $\frac{1}{2}$ హస్తము. భుజ 2 హస్తములు భుజవర్గము 4ను కోటికర్ణాంతరము $\frac{1}{2}$ చే భాగింప 8 లబ్ధము. ఇందు కోటికర్ణాంతరమును వ్యవకలించి యర్ధించ $\frac{15}{4}$ కోటి. కలిపి యర్ధించ $\frac{17}{4}$ కర్ణము. పద్మము యొక్క యొక్కము ప్రమాణము.

ఉపపత్తి: క్షేత్రజాత్యమువలన అనుపాతముచే

పైక్షేత్రమునందు అవల అనురిత్రభుజములందు ఆ జాత్యము ఆవలజాత్యమున్నుగలవు. ఇవి తొలుతప్రశ్నమునందే చూపబడినవి. అట్లు అవరోహణమందు ఉపయుక్తమగు అంచమును చేయుటవలన రెండు జాత్యములు అగుచున్నవి. అందు అల, లల రేఖలు సమములగుటచే అవలత్రిభుజము సమద్విబాహుకము కావున

[illegible] (రేఖాగణిత 1 అ. 5 ప్ర. 20 ప్ర. పూ.) [illegible] (రేఖా 6 అ. 8 ప్ర. పూ.) [illegible]

[illegible]

[illegible] ∴ [illegible]

[illegible] ∴ [illegible]

∴ [illegible]

[illegible]

(2) [illegible] (103, 104 ప్ర. పూ.)

(3) [illegible]

∴ [illegible]

[illegible]

[illegible]

[illegible]


[illegible]

159. సూ. [illegible] (ఉదా. పూ.)

ఉదాహరణం

వృక్షాద్ధస్తశతోచ్ఛ్రయాచ్ఛతయుగే వాపీంకపిః కోప్యగా
దుత్తీర్యాథ పరో ద్రుతం శ్రుతిపథేనోడ్డీయ కించిద్ద్రుమాత్ ।
జాతైవం సమతా తయోర్యదిగతా వుడ్డీనమానం కియ
ద్విద్వంశ్చేత్సుపరిశ్రమోస్తి గణితే క్షిప్రం తదాచక్ష్వ మే ॥ [illegible]

తా॥ ఒక తాటిచెట్టు 100 హస్తములు ఎత్తుగా [illegible] 200 హస్తము [illegible]



ఇచట ఆఉ = తాళవృక్షమానము 100 హస్తములు. ఆవ = తాళవృక్షాంతరము 200 హస్తములు. ఉవ = ఉడ్డీనము, ఆవ = కోటి, ఆవ = భుజ, ఉవ = కర్ణము.

ఆఉ + ఆవ = ఉవ + వవ = వానరగమనగతి. ఇట్లు కోటికర్ణయోగము భుజమున్ను ఇవ్వబడెను, కోటికర్ణయోగము చెప్పబడెను. కోటికర్ణప్రమాణములు చెప్పవలయును.

న్యాసః వృక్షవాప్యంతరం ౨౦౦ వృక్షోచ్ఛ్రాయః ౧౦౦ లబ్ధ ముడ్డీనమానమ్ ౫౦ కోటిః ౧౫౦ కర్ణః ౨౫౦ భుజః ౨౦౦

ఈ సూత్రప్రకారము $\dfrac{\text{ఆఉ} \times \text{ఆవ}}{2\,\text{ఆఉ} + \text{ఆవ}} = \dfrac{100 \times 200}{2 \times 100 + 200} = \dfrac{20000}{400} = 50$ ఉవ

$\therefore$ ఆఉ + ఉవ = 100 + 50 = 150 కోటి. ఉవవ — ఉవ = 300 — 50 = 250 కర్ణము

ఉపపత్తి: భుజప్రశ్నోక్త సమీకరణముచే చెప్పబడుచున్నది.

ఉవ + ఆఉ = కో $\therefore$ (ఉవ + ఆఉ)^2 + ఆవ^2 = వవ^2

$\therefore$ ఉవ^2 + 2ఉవ.ఆఉ + ఆఉ^2 + ఆవ^2 = వవ^2

ఇచట వవ = (ఆఉ + ఆవ) — ఉవ = ఆఉ + ఆవ — ఉవ

$\therefore$ ఉవ^2 + 2ఉవ.ఆఉ + ఆఉ^2 + ఆవ

= ఆఉ^2 + ఆవ^2 + ఉవ^2 + 2ఆవ.ఆఉ — 2ఉవ.ఆఉ — 2ఉవ.ఆవ

పక్షద్వయమునందును సమశోధనము చేయగా

2 ఉవ.ఆఉ = 2ఆవ.ఆఉ — 2 ఉవ.ఆఉ — 2ఉవ.ఆవ

$\therefore$ 4 ఉవ.ఆఉ + 2ఉవ.ఆవ = 2ఆవ.ఆఉ రెండుచే భాగించిన

2 ఉవ.ఆఉ + ఉవ.ఆవ = ఆవ.ఆఉ.

= ఉవ (2ఆఉ + ఆవ) = ఆవ.ఆఉ $\therefore \dfrac{\text{ఆవ.ఆఉ}}{2\,\text{ఆఉ} + \text{ఆవ}}$ = ఉవ

ఇట్లీపద్ధతి యుక్తమన్న దగుచున్నది. ప్రశ్నోత్తరభేదములను విస్తరభీతిచే వ్రాయలేదు.

భుజకోట్యోర్యోగే కర్ణే చ జ్ఞాతే పృథక్కరణసూత్రం వృత్తం
కర్ణస్య వర్గాద్ద్విగుణాద్విశోధ్యో దోఃకోటియోగస్య కృతిస్తదీయం మూలం।
యోగో ద్విధా మూలవిహీనయుక్తః స్యాతాం తదర్ధే భుజకోటిమానే॥

కర్ణస్య వర్గాత్ ద్విగుణాత్ = రెట్టింపబడిన కర్ణవర్గమువలన, దోఃకోటియోగస్య కృతిః = తీసివేయబడిన (అనగా వర్గింపబడిన) భుజకోటియోగము విశోధ్యః = వ్యవకలింపదగినది. తదీయమూలం (శేషము) = ఆశేషముయొక్క మూలము చేయదగినది. యోగః = భుజకోటియోగము ద్విధా = రెండుచోట్ల (వ్రాయబడినది) మూలవిహీనయుక్తః (సన్) = మూలముచే ఒకచో వ్యవకలింపబడినదియు మరియొకచో కలుపబడినదియు చేయదగినది. తదర్ధే భుజకోటిమానే స్యాతాం = వానియొక్క సగములు భుజకోటిప్రమాణములగును.


160. ప్ర. కర్ణవర్గమును రెట్టించి దానివలన భుజకోటియోగముయొక్క వర్గమును తీసివేయుము. ఆశేషముయొక్క మూలమును భుజకోటియోగమునందు కలిపి అర్ధించిన కోటియగును. వ్యవకలించి అర్ధించిన భుజయగును.

ఉదాహరణమ్

దశ సప్తాధికః కర్ణస్త్ర్యధికా వింశతిః సఖే।
భుజకోటియుతిర్యత్ర తత్ర తే మే పృథగ్వద॥ ౭౫॥

తా॥ ఒకచోట్లయందు కర్ణము 17 భుజకోటియోగము 23 మిత్రుడా! ఆక్షేత్రమునందు వాని భుజకోటులను వేరుగ చెప్పుము.

న్యాసః. కర్ణః ౧౭ దోఃకోటియోగః ౨౩ జాతే భుజకోటీ ౮, ౧౫



కర్ణము17 దీనివర్గము 289 రెట్టింప 578 దీనివలన భుజకోటియోగము 23 యొక్క వర్గమును వ్యవకలింప 49 దీనిమూలము 7 ను భుజకోటియోగమునకలుప 23 + 7 = 30 వ్యవకలింప 23 — 7 = 16 అర్ధింప 15, 8 కోటి భుజములగుచున్నవి.

ఉపపత్తి: భు^{2} + కో^{2} = క^2, భు + కో = యోగ

రెండురాసులవర్గయోగమును అరాసులయోగమును తెలిసినవి. అప్పుడు (105 ప్ర. చే)(భు^{2} + కో^{2})2 — (భు + కో)^2 = (కో — భు)^2


దీనివర్గమూలము (కో — భు) ను (భు² + కో²) 2 — (కో — భు)² = (భు + కో)² దీనిమూలము (కో + భు) రాశియోగముచే రాశ్యంతరమును రాశ్యంతరముచే రాశియోగమును తెలియుచున్నవి. పిమ్మట రాశియోగ రాశ్యంతరములవలన (108 ప్ర. చూ) రాసులు తెలియును.

ఉదాహరణమ్

దోఃకోట్యో రంతరం శైలాః కర్ణో యత్ర త్రయోదశ।
భుజకోటీ పృథక్ తత్ర వదాశు గణకోత్తమ॥ [illegible]॥

కాగ ఒకజాత్యత్రిభుజమునందు కోటిభుజాంతరము 7, కర్ణము 13 అట్టి గణకోత్తమా! భుజకోటులను శీఘ్రముగ వేరుగ చెప్పుము.

న్యాసః. కర్ణః ౧౩ భుజకోట్యంతరం ౭ లబ్ధే భుజకోటీ ౫, ౧౨



7

కర్ణము 13 యొక్క వర్గము 169 దీని రెట్టింపు 338 దీనివలన భుజకోట్యంతర 7 వర్గము 49 ను తీసివేయగ 289 శేషము. దీనిమూలము 17 ఇదియు భుజకోట్యంతరమును కలిపి యర్ధించిన $\frac{17+7}{2} = 12$ కోటి, తీసివేసిన దాని యర్ధించిన $\frac{17-7}{2} = 5$ భుజ. యని వచ్చుచున్నవి.

లంబావబాధాజ్ఞానాయ కరణసూత్రం వృత్తం.

అన్యోన్యమూలాగ్రగసూత్రయోగా ద్వేణ్వోర్వధే యోగహృతే వలంబః। వంశౌ స్వయోగేన హృతా వభీష్టభూఘ్నౌ చ లంబోభయతః కుఖండే॥ ౧౫౮॥

టీ॥ వేణ్వోర్వధే = వేణువులయొక్క వధమునందు, యోగహృతే = వేణువులయోగముచే భాగింపబడినదగుచుండ, అన్యోన్యమూలాగ్రగసూత్రయోగాత్ = ఒకరెండవదానియొక్క మూలాగ్రములనంటిన సూత్రములయోగము (కలిసినచోటు) నుండి అవలంబః = లంబము. వంశౌ = వేణువులు, అభీష్టభూఘ్నౌ = ఇష్టమగు భూమానముచే గుణింపబడినవైనను, స్వయోగేన హృతౌ

-ను వేణువులయోగముచే భాగింపబడినవైనను, లంబోభయతః = లంబమునకు రెండు ప్రక్కలయందు భూఖండములు (అనగా ఆబాధలు) అగును.

161. వ్యా. (1) ఒకభూమిపైగల రెండువంశాగ్రములు ఆధారములయొక్కయు కోటులు పరస్పరాభిముఖములుగ నున్నప్పుడు ఆకాశమునందలి కర్ణములయోగమునుండి భూమియందు చేర్చబడిన లంబమానము లంబమానమును నిరుపక్షములందు భూఖండములనున్న తెలియుటకు పద్ధతి.

(2) వేరువేరు ప్రమాణములుగల రెండు స్తంభములందు వేయబడిన వేణువుల కోటులు ఆధారములయొక్కయు మధ్యనున్న భూమి భుజ. ఒకదాని మూలమునుండి మరియొకదాని యగ్రమునకు కట్టబడిన సూత్రములు కర్ణములు.

(3) అవధారణలు కలిపిన వేణువుల యోగముచే భాగింప బడినచో కర్ణసూత్రములయోగమునుండి భూమిపై పడిన లంబము అవధానములగును.


(4) ఆ వేణువుల ప్రమాణములను అభీష్టభూప్రమాణముచే వేర్వేరుగ గుణించి ఆవేణుప్రమాణములయోగముచే భాగింప లంబమునకు నిరుపక్షములందు ఆబాధ లగును.

ఉదాహరణమ్

పంచదశదశకరోచ్ఛ్రయవేణ్వో రజ్ఞాతమధ్యభూమికయోః।
ఇతరేతరమూలాగ్రగసూత్రయుతే ర్లంబమానమాచక్ష్వ॥ ౧౫౯॥

కాగ ఒకవేణువు 15 హస్తములు, మరియొకవేణువు 10 హస్తములు. వీని నడిమియొక్కయు మధ్యభూమియొక్క ప్రమాణము తెలియదు. ఆవేణువులు రెండిటిని ఒకదాని మూలమునుండి మరియొకదాని అగ్రమునకు కట్టబడిన కర్ణరూపములైన సూత్రముల యోగమునుండి లంబప్రమాణమును చెప్పుము.

న్యాసః వంశౌ ౧౫, ౧౦ జాతో లంబః ౬. వంశాంతరభూః ౫ అతో జాతే భూఖండే ౩, ౨ అథవా భూః ౧౦ ఖండే ౬, ౪ వా భూః ౨౦ ఖండే ౧౨, ౮, ఏవం సర్వత్ర లంబః ౬ ఏవ. యద్యత్ర భూమిస్తుల్యైవ వంశకోటి ప్రమాణభూఖండేన కిమితి త్రైరాశికేన సర్వత్ర ప్రతీతిః.



ఈ క్షేత్రమునందు అక ఒక వేణువు. చగ ఒక వేణువు. రెండు వేణువులకును కగ భూమి. అక, చగ రేఖలు వేణువులు. అగ, చక రేఖలు అన్యోన్యమూలాగ్రగసూత్రములు. ఛ ఆ సూత్రముల యోగము. ఛల సూత్రయోగమునుండి లంబము. ఉక్తరీతిప్రకారము రెండు వేణువులయొక్క యోగము అక + చగ = 15 + 10 = 25 వేణువులయొక్క గుణనము అక × చగ = 15 × 10 = 150

ఇట్లు వేణుగుణనముచే వేణుయోగమును భాగించిన సూత్రయోగమునుండి లంబమగును.


$$\frac{అక \times చగ}{అక + చగ} = ఛల = \frac{15 \times 10}{15 + 10} = \frac{150}{25} = 6 \text{ లంబము}$$

రెండు వేణువులయొక్క మధ్యమున్న భూమి యెంతయున్నను లంబమిదియే యగును. భూమి 5 అనుకొనుడో సూత్రప్రకారము పెద్ద వేణువును భూమానమునచే గుణించి వేణుయోగముచే భాగించిన $\frac{అక \times భూ}{అక + చగ} = \frac{15 \times 5}{15 + 10} = \frac{75}{25} = 3$

అక వేణువుకు దగ్గరనున్న భూఖండము కల ఆబాధ, ఇట్లు $\frac{చగ \times భూ}{అక + చగ} = \frac{50}{25} = 2$ ఇతర ఆబాధ.

ఇట్లు భూమి 10 అనుకొనిన ఆబాధలు 6, 4 భూమి 15 అనుకొనిన 9, 6 ఆబాధలు, భూమి 20 అనుకొనిన 12, 8 ఆబాధలు అగుచున్నవి. భూగణితము పరిశ్రమలేనివారికి, త్రైరాశికముచే తెలియుచున్నది. ఎట్లనగా: భూమిభుజములను నప్పుడు వేణుస్థానీయమునకు, ఆబాధభుజమునకు నెంతలో తెలియును? ఈ త్రైరాశికముచే లంబము తెలియును. అట్లు వేణుస్థానీయ భూమిభుజమునకు లంబస్థానీయ భుజమెంత? ఈ త్రైరాశికములచే ఆబాధలు తెలియుచున్నవి. జాత్యంతర్గతజాత్యములచేత సాజాత్యమువలన త్రైరాశికమువలన చేయగా సిద్ధాంతరీతిచే సాధింపబడిన లంబాబాధలు సరిపడుచున్నవి. కాని సూత్రపద్ధతి

యుక్తిగనుక్కొనియెడి తెలుసుకొనవలయును అని ఆచార్యులవారే వ్రాసియున్నారు.



ఉపపత్తి: ఇందు అక పెద్ద వేణువు చగ చిన్న వేణువు. ఛల లంబము. అక రేఖ పెరిగినప్పుడు కచ రేఖ చగ రేఖతో సమానముగనుట్టు వృద్ధి చేయబడినది. అట్లు చగ రేఖయు గట రేఖ అక రేఖతో సమముగనట్లు ఈ బిందువువరకును వృద్ధి చేయబడినది. పిమ్మట కట, గచ, కర్ణరేఖలు చేయబడినవి. ఛల లంబరేఖయు పెంచబడినది. ఈ ఛల రేఖ గచ రేఖతో ఙ్ద స్థానమున కలిసినది, కావున నిందు,

చగ = కచ, అక = గట ∴ అక + చగ = అచ = టగ ఇట్లు సమ రేఖ చగ, కచ, రేఖలకు సమానాంతరరేఖ యగుచున్నది. మరియు కచ = గచ కావున చకటగ సమానాంతర చతుర్భుజ క్షేత్రమగుచున్నది.

∴ చగ = కచ = ఛయ = చిన్న వేణువు.

మరియు అచగ త్రిభుజమునందు ఛయగ త్రిభుజము అంతర్గతమై సజాతీయ మగుచున్నది కావున అనుపాతము,

(1) అచగ త్రిభుజమునందు అచ భూమియందు అక ఆధారమనగా ఛయగ త్రిభుజమునందు ఛయ భూమియందు నెంతతబాధ యుండును? ఛల యగుచున్నది.

$$\therefore \frac{అక \times ఛయ}{అచ} = \frac{అక \times చగ}{అక + చగ} = ఛల$$


(2) ఇట్లు అచగ త్రిభుజమునందు అచ ఆధారమునందు కగ లంబమనగా ఛయగ త్రిభుజమునందు ఛయ ఆధారమునందు లంబమెంతయగునని కలుగుచున్నది.

$$\therefore \frac{కగ \times ఛయ}{అచ} = \frac{భూ \times చగ}{అక + చగ} = గల = \text{చిన్న యాబాధయగును.}$$

[illegible]

$\frac{[illegible]}{[illegible]} [illegible] = \frac{[illegible] \times [illegible]}{[illegible] + [illegible]}$ [illegible]

[illegible]



[illegible]

అక్షేత్రలక్షణసూత్రం


[illegible]


[illegible]

ఉదాహరణమ్

[illegible]

162. ప్ర. [illegible] చతుర్భుజక్షేత్రమునందు 3, 6, 2, 12 భుజములనియు త్రిభుజక్షేత్రమున 3, 6, 9 భుజములనియు [illegible]





[illegible]

3 + 3 + 6 = 11 [illegible]

[illegible]

కంటె [illegible] భుజములయోగము [illegible] అధికమగును. దానింబట్టి [illegible] క్షేత్రమునందు 3 భుజములయొక్క యోగము [illegible] కంటె [illegible] గాగలదు. ఇట్లు [illegible] భుజాదిక్షేత్రములందును తెలియవలెను.

అబాధాదిజ్ఞానాయ కరణసూత్రం వృత్తద్వయం

త్రిభుజే భుజయోర్యోగస్తదంతరగుణో భువా హృతో లబ్ధ్యా।
ద్విస్థా భూరూనయుతా దలితాబాధే తయోః స్యాతామ్॥
స్వాబాధాభుజకృత్యోరంతరమూలం ప్రజాయతే లంబః।
లంబగుణం భూమ్యర్ధం స్పష్టం త్రిభుజే ఫలం భవతి॥ ౧౬౩॥

టీ: త్రిభుజే = త్రిభుజక్షేత్రమందు భుజయోః = భుజములయొక్క యోగః = యోగము తదంతరగుణః = భుజములయొక్క అంతరముచే గుణింపబడినదై భువా = భూమిచే హృతః = భాగింపబడినదై లబ్ధ్యా = లబ్ధముచే ద్విస్థా = రెండుచోట్ల [illegible] భూః = భూమి ఊనయుతా = వ్యవకలింపబడినదియు కలుపబడినదియునై దలితా = (సగమైన) అర్ధింపబడినదియునై తయోః = [illegible] అబాధే = ఆబాధలు స్యాతాం = అగుచున్నవి. స్వాబాధాభుజకృత్యోః = తనయొక్క ఆబాధయొక్కయు భుజముయొక్కయు వర్గములయొక్క అంతరమూలం = అంతరముయొక్క మూలము, లంబః = లంబము ప్రజాయతే = అగుచున్నది భూమ్యర్ధం = భూమియొక్క సగము లంబగుణం = లంబముచే గుణింపబడినదై త్రిభుజే = త్రిభుజక్షేత్రమందు స్పష్టం = స్పష్టమగు ఫలం = [illegible], భవతి = అగుచున్నది.

163. వి. (1) (పు 140 వ 11 పటి) రెండుభుజములయొక్కయు యోగమును ఆభుజముల అంతరముచే గుణింపవలెను. అగునట్టి ఫలమును భూమిచే భాగించగా వచ్చు లబ్ధమును ఒకచోట భూమియందు కలుపవలెను ఒకచోట భూమినుండి వ్యవకలింపవలెను. ఆ రెంటిని అర్ధింపవలెను. అవి ఆబాధలగును, అందు పెద్దదానిని పెద్ద భుజసంబంధమైనది చిన్న ఆబాధ చిన్నభుజసంబంధమైనది.

(2) ఆబాధయొక్కయు దానిభుజముయొక్కయు వర్గముల అంతరముయొక్క మూలము లంబమగును.


(3) లంబముచే భూమిని గుణించి అర్ధించినను భూమ్యర్ధమును గుణించినను ఆ త్రిభుజక్షేత్రముయొక్క స్పష్టఫలమగును.

ఉదాహరణమ్

క్షేత్రే మహీ మనుమితా త్రిభుజే భుజౌ తు యత్ర త్రయోదశ తిథిప్రమితౌ చ మిత్ర।
తత్రావలంబకమితిం కథయాబధే చ క్షిప్రం తథా చ సమకోష్ఠమితిం ఫలాఖ్యామ్॥ ౧౬౪॥

తా: మిత్రుడా! ఒకత్రిభుజక్షేత్రమునందు భూమి 14, భుజములు ఒకభుజ 13 రెండవభుజ 15 ఆ త్రిభుజమునందు లంబప్రమాణమును ఆబాధలను అట్లే క్షేత్రముయొక్క ఫలమును శీఘ్రముగ చెప్పుము.

న్యాసః. లబ్ధే ఆబాధే ౫, ౯ లంబశ్చ ౧౨ క్షేత్రఫలంచ ౮౪



ఇచట ప్రథమభుజ = కఖ = 13, ద్వితీయభుజ = కచ = 15, భూమి = ఖచ = 14, లంబము = కథ = 12, థఖ = ప్రథమ = 5, థచ = ద్వితీయ = 9 ఫలము 84 అగుచున్నది. ఎట్లనగా భుజములను భూమిని మాత్రమే తెలిసినచో చేసిన గణితము చూపబడుచున్నది. భుజములయోగము 13 + 15 = 28 ను భుజముల అంతరము 15 − 13 = 2 చే గుణింప 28 × 2 = 56, భూమిచే భాగింప 56 ÷ 14 = 4 లబ్ధమును భూమియందు కలుప 14 + 4 = 18 భూమినుండి వ్యవకలింప 14 − 4 = 10 అర్ధింప 9, 5 ఆబాధలు. అనగా ఖథ = 5, థచ = 9 ప్రథమభుజ 13 వర్గము 169 వలన ప్రథమాబాధ 5 వర్గము 25 ను వ్యవకలింప 169 − 25 = 144 లంబవర్గము. దీనిమూలము 12 లంబము. లేక ద్వితీయాబాధావర్గము 81 ను ద్వితీయభుజవర్గమునుండి వ్యవకలింప 225 − 81 = 144 లంబవర్గమే యగుచున్నది. లంబము 12 చే భూమి 14 ని గుణించి 168 అర్ధింప 84 ఫలము. లేక లంబముచే భూమ్యర్ధమును గుణింప $12 \times \frac{14}{2} = 12 \times 7 = 84$ ఫలము.


ఉపపత్తి: (1) [illegible]

[illegible] (150 పుటలో) [illegible]

[illegible]

(2) [illegible]

(3) [illegible]




[illegible]

[illegible]

[illegible] (108 పుట) [illegible]

(4) [illegible] (150 పుట) [illegible]



[illegible]

కాబట్టి కల × గల = కభగల ఆయతఫలము, ఇట్లు కల × లఘ = ఖలఘ ఆయత

ఫలము కాబట్టి $\frac{\text{కల} \times \text{గల}}{2}$ = కగల త్రిభుజఫలము, $\frac{\text{కల} \times \text{లఖ}}{2}$ = కలఖ త్రిభుజ

ఫలమున్ను అగుచున్నవి.

$$\therefore \frac{(\text{కల} \times \text{గల})}{2} + \frac{(\text{కల} \times \text{లఖ})}{2} = \text{కగఖ త్రిభుజఫలము.}$$

$$= \frac{\text{కల} \times (\text{గల} + \text{లఖ})}{2} = \frac{\text{లంబ} \times \text{భూ}}{2} = \text{లంబ} \times \frac{\text{భూ}}{2} = \text{కగఖ త్రిభు}$$

జఫలము ఇట్లు ఫలానయనము ఉపపన్నము అగుచున్నది.

164. ప్ర. సూ (1) ఉపపత్తి ఆబాధాంతరస్వరూపమువలన అవ

గాహనము.

$$\text{ఆబాధాంతర} = \text{ఆ అం} = \frac{(\text{ద్విభు} + \text{ప్రభు}).(\text{ద్విభు} - \text{ప్రభు})}{\text{భూ}} \text{ దీనిచేత బాధలు}$$

$$\frac{\text{భూ} + \text{ఆఅం}}{2} = \frac{\text{భూ}^2 + \text{ద్విభు}^2 - \text{ప్రభు}^2}{2\ \text{భూ}} = \text{ద్వి ఆ}$$

$$\frac{\text{భూ} - \text{ఆ అం}}{2} = \frac{\text{భూ}^2 - \text{ద్విభు}^2 + \text{ప్రభు}^2}{2\ \text{భూ}} = \text{ప్ర ఆ.}$$

ఆబాధావర్గము భుజవర్గమువలన వ్యవకలించిన లంబవర్గమగును. కాబట్టి

లంబవర్గము.

$$\text{ప్రభు}^2 - \text{ప్రఆ}^2 = \text{ప్రభు}^2 - \left\{\frac{\text{భూ}^2 - \text{ద్విభు}^2 + \text{ప్రభు}^2}{2\ \text{భూ}}\right\}^2$$

$$= \frac{4\ \text{భూ}^2.\ \text{ప్రభు}^2 - (\text{భూ}^2 - \text{ద్విభు}^2 + \text{ప్రభు}^2)^2}{4\ \text{భూ}^2}$$

$$= (2\text{భూ} \times \text{ప్రభు} + \text{భూ}^2 - \text{ద్విభు}^2 + \text{ప్రభు}^2)$$

$$\times (2\text{భూ}.\text{ప్రభు} - \text{భూ}^2 + \text{ద్విభు}^2 - \text{ప్రభు}^2) \times \frac{1}{4\text{భూ}^2}$$

$$= \{(\text{భూ} + \text{ప్రభు})^2 - \text{ద్విభు}^2\} \times \{\text{ద్విభు}^2 - (\text{భూ} - \text{ప్రభు})^2\} \times \frac{1}{4\text{భూ}^2}$$

$$= \{(\text{భూ} + \text{ప్రభు} + \text{ద్విభు})\ (\text{భూ} + \text{ప్రభు} - \text{ద్విభు})\}$$

$$\times \{(\text{ద్విభు} + \text{భూ} - \text{ప్రభు})\ (\text{ద్విభు} + \text{ప్రభు} - \text{భూ})\} \frac{1}{4\text{భూ}^2} \times \frac{4}{4}$$

$$= \left(\frac{\text{భూ} + \text{ప్రభు} + \text{ద్విభు}}{2} \times \frac{\text{భూ} + \text{ప్రభు} - \text{ద్విభు}}{2} \times \frac{\text{భూ} + \text{ద్విభు} - \text{ప్రభు}}{2}\right.$$

$$\left.\times \frac{\text{ప్రభు} + \text{ద్విభు} - \text{భూ}}{2}\right) \times \frac{4}{\text{భూ}^2} \text{ దీనియొక్క మూలము లంబమగుచున్నది.}$$

$$\text{కాబట్టి లంబ} = \frac{2}{\text{భూ}} \times$$

$$\sqrt{\frac{\text{భూ} + \text{భు} + \text{ద్విభు}}{2} \cdot \frac{\text{భూ} + \text{భు} - \text{ద్విభు}}{2} \cdot \frac{\text{భూ} + \text{ద్విభు} - \text{భు}}{2} \cdot \frac{\text{భు} + \text{ద్విభు} - \text{భూ}}{2}}$$

(ఇచట ప్రభు = భు ఇట్లు గ్రహించవలయును.)

ఇందులకు మ. మ. సం. బాపుదేవశాస్త్రిగారి శ్లోకమాత్రము.

త్రిభుజే సమస్తదోర్యుతిదలం చతుస్స్థం భుజైః క్రమాద్రహితం।

తస్యాభిహతేర్మూలా ద్విఘ్నాద్భూహృల్లంబం భవేల్లంబః॥

తా॥ త్రిభుజక్షేత్రమందు అన్నిభుజములయొక్క యోగమును అర్ధముచేసి నాలుగుస్థానములందుంచి ఒకొక్కస్థానమునందు ఒకొక్కభుజము క్రమముగా వ్యవకలించవలెను వానియొక్క గుణనముయొక్క వర్గమూలమును 2 చే గుణించి భూమిచే భాగించిన లంబమగును. పైస్వరూపమునందు సముద్విభుజ (భూ + ప్రభు + ద్విభు) ఈభాగము సర్వభుజయోగార్ధమైయున్నది. దీనిని అర్ధించి ద్వితీయభుజము వ్యవకలించిన

$$\frac{\text{భూ} + \text{ప్రభు} + \text{ద్విభు}}{2} - \text{ద్విభు} = \frac{\text{భూ} + \text{ప్రభు} - \text{ద్విభు}}{2} \text{ అగుచున్నది.}$$

ఇదియే రెండవసంఖ్యగానున్నది. ఇట్లు 3, 4 సంఖ్యలను గ్రహించవలెను. తక్కినగణితము శ్లోకమునబట్టి చేయుట పైస్వరూపమువలన స్పష్టము కాగలదు.


ఋజుబాహ్వోదాహరణం.

దశసప్తదశప్రమౌ భుజౌ త్రిభుజే యత్ర నవప్రమా మహీ।

అబధే వద లంబకం తథా గణితం గాణితికాశు తత్ప్రమే॥

ఉ॥ గణితజ్ఞా! యత్రిభుజక్షేత్రమునందు భుజలు 10, 17 పరిమాణములు గలవియో భూమి 9 పరిమాణముగలదియో ఆక్షేత్రమునందు ఆబాధలు లంబమును అవ్యాకులము ఫలమును నాకు శీఘ్రముగ చెప్పుము.

న్యాసః. భుజౌ ౧౦।౧౭ భూమిః ౯ అత్ర త్రిభుజే భుజయోర్యోగః ౨౭ ఇత్యాదినా లబ్ధం ౨౧ అనేన భూమిర్న సంభవతి. అతో దేవ భూః [illegible] శేషాబాధా ఋణగతా అబాధా దిగ్వైపరీత్యేనేత్యర్థః [illegible] లంబః ౮ ఫలం ౩౬.



